
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 10, జులై 2024 16 పేజీలు

## సంక్షేమ అభివృద్ధి పనులను పకడ్బందీగా అమలు చేయాలి

ప్రభుత్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




భువనగిరి ప్రభాతవార్త: మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, ఉద్యోగుల బదిలీల తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు.

2లో...

## గర్భిణీలకు ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు బంద్



నల్గొండ అర్బన్, జులై 9, ప్రభాతవార్త : పుట్టబోయే శిశువు పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలల్లో రక్తహీనత పోషకాహార లోపం ఉండొద్దనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన న్యూట్రీషన్ కిట్లకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రహణం పట్టింది. ఐదు నెలలుగా గర్భిణులకు ఇవ్వాల్సిన సుమారు 9వేల కిట్లు అందటం లేదు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవించే వరకు ఐదు తొమ్మిదో నెలల్లో మొత్తం రెండుసార్లు రూ. 2 వేల విలువ చేసే పోషకాహారాలతో కూడిన కిట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించింది. ఇవి గత జనవరి వరకు సజావుగా సాగగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటి ఊసే లేకుండా పోయింది.


**గత మూడు నెలల నుండి జిల్లాలో 4,257 కాన్పులు**



2 లో..

## పండించే రైతుకే పంట సాయం..!





- రైతు భరోసాపై నేడు మంత్రుల వర్క్‌షాప్
- ప్రజాభిప్రాయ సేకరణ ఖమ్మం నుంచి మొదలు
- 22 నుంచి నల్లగొండలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం
- నేడు ఖమ్మంలో డిప్యూటీ సీఎంతో సహా ముగ్గురు మంత్రుల సమావేశం

నల్లగొండ ప్రభాతవార్త ప్రతినిధి: దున్నేవాడికి భూమి ఈ నినాదం ఈ ప్రాంతంలో ఒకప్పుడు చాలా మంది భూస్వాముల వెన్నులో వణుకు పుట్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా రైతు భరోసా విషయంలో పండించే రైతుకే పంటసాయం అనే సరికొత్త నినాదం తెరపైకి వచ్చింది. రైతు భరోసాపై రైతులు,ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ ఈనెల 22 నుంచి నల్లగొండలో ప్రారంభం కానుంది. ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన వర్క్‌షాప్ నిర్వహణకు మొట్ట మొదటిగా ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి శ్రీకారం చుట్టనున్నారు.

2లో...

## సాగర్ డ్యాంను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



నాగార్జునసాగర్, జూలై 09, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ డ్యాంను మంగళవారం తెలంగాణ క్యాడర్‌కు చెందిన ట్రైనీ కలెక్టర్లు సందర్శించారు. తెలంగాణ క్యాడర్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు తెలంగాణలోని పలు జిల్లాల్లో అసిస్టెంట్ కలెక్టర్లుగా కేటాయించబడ్డారు.

2 లో..




2లో...

## అడవిని తలపిస్తున్న ఆసుపత్రి

- పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న ఆసుపత్రి ఆవరణ
- దోమల వ్యాప్తికి నిలయంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- గాలి దుమారానికి నేలకూలిన చెట్లు, వాటిని తొలగించడంలో అలసత్వం
- రోగులకు కరువైన మౌలిక వసతులు,పట్టింపులేని సంబంధిత అధికారులు
- మోడల్ ఆసుపత్రి.. మోడుబారిన ఆసుపత్రిగా మారిన వైనం

పెన్‌పహాడ్,9జులై,ప్రభాతవార్త: మండలంలోని 29గ్రామ పంచాయతీలతో పాటు ఆవాస గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు పెరిగి దోమల వ్యాప్తికి నిలయంగా మారింది.

# గర్భిణీలకు ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు బంద్

మొదటి పేజి తరువాయి...

ఇక గర్భిణులు, పుట్టిన శిశువులకు గతంలో ఇచ్చిన కేసిఆర్ కిట్లను ఎంసీహెచ్ కిట్లుగా పేరు మార్చిన ప్రభుత్వం వాటిని కూడా అందించకోపోవడంతో నిరాశతో ఉన్నారు.

**ఒక్కొక్కరికి రూ. 2 వేలు విలువ చేసే కిట్లు :** గర్భిణులు, పుట్టబోయే శిశువులు పూర్తి ఆరోగ్యంగా, బలవర్ధకంగా ఉండాలనే ఉద్దేశంతో గతంలో న్యూట్రీషియన్ కిట్‌లను గత ప్రభుత్వం అందించింది. గత కొన్ని నెలలుగా న్యూట్రీషన్ కిట్ల పంపిణీ నిలిచిపోయింది. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటేనే శిశువులు ఆరోగ్యకరంగా పెరుగుతారన్న ఆలోచనతో గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవించే వరకు రెండు పర్యాయాలు రూ. 2వేల వ్యయంతో కిట్లు గతంలో అందించారు. కిట్లలో రెండు కిలోల న్యూట్రీషన్ మిక్స్‌డ్ పౌడర్, కిలో ఖర్జూర, 500 గ్రాముల నెయ్యి, ఐరన్ సిరప్ 3 బాటిళ్లు, అల్బెండజోల్ ట్యాబ్లెట్లు, ఒక కప్పు ఇతర వస్తువులు గర్భిణులకు అందేవి. ఇవి సుమారు జనవరి వరకు వచ్చాయని సంబందిత వర్గాలు అంటున్నాయి. తదుపరి కిట్ల పంపిణీ నిలిచిపోవడంతో గర్భిణులు నిరుత్సాహంతో ఉన్నారు.

**జిల్లాలో మూడు నెలలుగా నిర్వహించిన ప్రసవాలు :** జిల్లాలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో 4,257 ప్రసవాలు జరిగినట్లు వైద్య ఆరోగ్య శాఖ రికార్డులు తెలుపుతున్నాయి. జిల్లాలోని 60 ఆసుపత్రిలో ప్రసవాలను నిర్వహిస్తున్నాయి. ఏప్రిల్ నెలలో మొత్తం 1439 ప్రసవాలు కాగా దీనిలో ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు 443 కాగా, సిజేరియన్ ద్వారా 465 నిర్వహించారు. మే మాసంలో మొత్తం 1558 ప్రసవాలు కాగా, దీనిలో ప్రభుత్వ ఆసుపత్రిలో 475 ప్రసవాలు, సీజేరియన్ ద్వారా 493 ప్రసవాలు చేశారు. జూన్ మాసంలో మొత్తం 1260 కాన్పులు కాగా, వాటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసావాలు 415 కాగా, సీజేరేయిన్ ద్వారా 376 అయ్యాయి. ఏప్రిల్ మాసంలో 908 కాన్పులు, మే మాసంలో 968 ప్రసవాలు, జూన్ నెలలో 791 ప్రసవాలు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు 390 నమోదు కాగా, సిజేరియన్ ద్వారా 1200 కాన్పులు జరిగాయి. మూడు మాసాలలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో 1590 కాన్పులు నిర్వహించారు.

**న్యూట్రిషన్ కిట్లకు మంళమేనా...** జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నుంచి ప్రస్తుతం జులై వరకు సుమారు 5 వేల ప్రసావలు జరిగాయన్న అంచనాలున్నాయి. ఐదు నెలల కాలంలో కొంత మంది గర్భిణులకు రెండు, మిగిలిన వారికి మూడు సార్లు చొప్పున న్యూట్రీషన్ కిట్లు అందాల్సి ఉంది. దాదాపుగా జిల్లా వ్యాప్తంగా సుమారు 9,300 మంది



ఉన్నట్లు అంచనా ఉంది. కొత్తగా ప్రభుత్వం న్యూటీషన్ కిట్లు కొనుగోలు చేయకపోవడంతో నిల్వలు అయిపోయి సరఫరాను నిలిపివేసినట్లు సంబంధిత వర్గాలు అంటున్నాయి. అయితే న్యూట్రీషన్ పథకానికి సర్కారు మంగళం పాడుతుందా... ఎప్పటి మాదిరిగానే కొనసాగిస్తుందా అన్న చర్చలు చోటు చేసుకుంటున్నాయి.



**కిట్ల నిలివేతతో గర్భిణులకు అవస్థలు..**
**పాలడుగు ప్రభావతి, ఐద్వా జిల్లా కార్యదర్శి.**

గర్భిణులకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలిపివేయడంతో అవస్థలు పడుతున్నారు. గర్భిణులు, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టినప కిట్ల పంపిణీపై నిర్లక్ష్యం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం వెంటనే కిట్ల పంపిణి జరపాలి.



**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్తాం...**
**డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిఎంహెచ్ఓ**

గర్భిణులకు న్యూట్రీషన్ల పంపిణీ దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా జరగడం లేదని తెలుస్తోంది. జిల్లాలో న్యూట్రీషన్ల పంపిణీ పరిస్థితి పలువురు ఇటీవల మా దృష్టికి తీసుకవచ్చారు. పరిస్థితిని ఉన్నతాధికారులకు వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాము.

# పండించే రైతుకే పంట సాయం..!

మొదటి పేజి తరువాయి...

రైతు భరోసా పథకం కింద రైతులకు చేసే సాయంపంట సాయం ఎలా చేయాలి ? ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై ప్రజలనుంచి ప్రభుత్వం విస్తృతంగా అభిప్రాయాలను సేకరించింది. ఇందులో పంట పండించే వాడికే సాయం అందించాలని కొత్త నినాదం వినిపిస్తోంది. నిజంగా పంట పండించే వాండికి పంటసాయం అనేది స్థూలంగా చూసినప్పుడు ఇదే సరైన న్యాయం అనిపిస్తుంది అయితే మరికొంత మంది పంట పండించటం చేతకాక తమ పొలాలను కౌలుకు ఇచ్చుకున్న రైతుల సంగతేంటి అనేది ఇప్పుడు చాలా మంది రైతులను వేదిస్తున్న ప్రశ్న. ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకు రైతు భరోసా ఇవ్వాలి పంట పండించే రైతుకే ఇవ్వాలా భూమి కౌలుకు ఇచ్చుకున్న రైతుకు కూడా ఇవ్వాలా ఒక వేళ భూమి కౌలుకు ఇచ్చుకున్న రైతుకు రైతు భరోసా ఇస్తే ఆభూమిలో పంట పండించిన నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా కౌలు రైతుకు పంటసాయం ఇవ్వకుంటే అన్యాయం కాదా మరి ఇటు రైతుకు అటు కౌలు రైతుకు పంట సాయం ఇవ్వకుంటే అన్యాయం కాదా మరి ఇటు రైతుకు అటు కౌలు రైతుకు పంట సాయం ఇవ్వడం ఎలా సాధ్యం... ఈ మొత్తం అంశాలపై రైతుల నుంచే సమగ్రమైన అభిప్రాయసేకరణ చేసేందుకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా ఏర్పడి రైతు భరోసా మంత్రి ఉపవర్గ ఉప సంఘం దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా రైతుల నుంచి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తోంది. అందులో భాగంగానే ఈ నెల 10వ తేది అంటే నేడు ఖమ్మంలో ఇదే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించేందుకు రైతు భరోసా ఉప సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సహా మంత్రులు వర్క్‌షాప్ నిర్వహించి రైతు భరోసాపై నూతన మార్గదర్శకాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలు చేయనున్నారు. దీంతో పాటు రాష్ట్రంలోని రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రైతులకు సంబంధించిన రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేసే విషయంలో కూడా ఈ వర్క్‌షాప్‌లో రైతాంగానికి తీపి కబురు చెప్పనున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా రైతుబంధు కింద భూస్వాములకు కూడా పంటసాయం ఇచ్చే సాంప్రదాయానికి చెక్ పెట్టనుంది. గతంలో వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు కూడా ప్రజల సొమ్మును రైతుబంధు రూపంలో ప్రభుత్వం దోచిపెట్టిందని తీవ్ర విమర్శలు ఉన్నాయి. అదే విధంగా పంటలకు పనికిరాని భూములకు ధరణిలో వ్యవసాయభూమిగా చూపించుకొని కొందరు రియల్ ఎస్టేట్ ఆసాములకు కూడా రైతుబంధు అందింది. అయితే గత ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని భూస్వాములకు అందించినప్పటికి భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసి అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకునే కవులు రైతును మాత్రం అసలు రైతుగానే గుర్తించలేదు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రైతుభరోసా పథకం కింద కవులు రైతులకు కూడా పంట సాయం చేసేందుకు సిద్దమవుతోంది. ఈ విషయంలోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాదానం చెబుతూ కౌలుకు ఇచ్చే రైతు కౌలుకు ఇచ్చే రైతు కౌలుకు తీసుకునే రైతు పంటసాయం విషయంలో ముందే మాట్లాడుకోవాలని పంట ఎవరు పండిస్తారు సహాయం వారే పొందుతారని ఒక సంకేతాన్ని వారికి ఇచ్చారు. అంటే పండించే వాడికే పంట సాయం అనే గొప్ప నినాదం రైతు భరోసా పథకం విషయంలో ముందుకు వస్తున్నట్లు రైతాంగంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వం ఎటువంటి మార్గదర్శకాలను రూపొందిస్తుందో ఏ స్థాయి రైతుకుసాయం ఇస్తుందో ఎవరిని ఎలా ఆదుకుంటుందో ఈ ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత స్పష్టంగా తెలియజేసే అవకాశం ఉంది.

**తొమ్మిది రోజుల పాటు సాగనున్న అభిప్రాయ సేకరణ..** రైతు భరోసా పథకం మార్గదర్శకాలు రూపొందించేందుకు వీలుగా అభిప్రాయ సేకరణకు వర్క్‌షాపులు ఈ విధంగా జరగనున్నాయి. మొట్ట మొదటి వర్క్‌షాపు ఈనెల 10వ తేదిన ఉమ్మడి ఖమ్మంజిల్లాలో నిర్వహిస్తుండగా, 11వ తేదిన అదిలాబాద్, 12వ తేదిన మహబూబ్‌నగర్, 13వ తేదిన వరంగల్, 16వ తేదిన సంగారెడ్డి, మెదక్ 18వ తేదిన నిజామాబాద్, 19వ తేదిన కరీంనగర్, 22వ తేదిన నల్గొండ, 23వ తేదిన రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. రైతులు ప్రజల నుండి విస్తృతంగా అభిప్రాయాలను సేకరించి సమగ్ర అధ్యాయనం తర్వాత మార్గదర్శకాలు రూపొందించి రైతులకు సరైన మేలు జరిగే విధంగా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయనుంది.

# సాగర్ డ్యాంను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు

మొదటి పేజి తరువాయి...

తెలంగాణ క్యాడర్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు తెలంగాణలోని పలు జిల్లాల్లో అసిస్టెంట్ కలెక్టర్లుగా కేటాయించబడ్డారు. వీరు తెలంగాణ దర్శన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగార్జునసాగర్‌ను చేరుకొని బుద్ధవనాన్ని సందర్శించారు. మంగళవారం సాగర్ ప్రధాన డ్యాంను, గ్యాలరీలను వీక్షించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం ప్రత్యేకతలను, వివరాలను వివరించారు. అనంతరం ఈ బృందం సాగర్ జలాశయంలో లాంచీలో విహరించారు. వీరితో పాటు మర్రి చెన్నారెడ్డి, మానవ వనరుల అభివృద్ధి సంస్థ నోడల్ అఫీసర్ శ్రీనివాస్ పెద్దబోయిన, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వర్‌రావు, అర్ఐ దండ శ్రీనివాసరెడ్డి, డ్యాం ఏఈ కృష్ణయ్య, విజయ విహ్యార్ మేనేజర్ కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# సంక్షేమ అభివృద్ధి పనులను పకడ్బందీగా అమలు చేయాలి



మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గత జూన్ మాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో వనమహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండా లని సూచించారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే ఉ ద్యో గుల బదిలీలు నిబంధనలను పాటిస్తూ 20లోగా ముగించాలన్నారు. ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, అదనపు కలెక్టర్లు పి.బెన్ షాలోమ్, కే.గంగాధర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజా రాణి, జిల్లా పరిషత సీఈఒ శోభారాణి, జిల్లా గ్రామీ ణభివృద్ధి అధికారి ఎంప కృష్ణన్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ పాల్గొన్నారు.

# అడవిని తలపిస్తున్న ఆసుపత్రి

మొదటి పేజి తరువాయి...

అంతేకాకుండా వేసవికాలంలో వచ్చిన గాలి దుమారానికి భారీ వృక్షాల కొమ్మలు విరిగి నేలకూలి సమావేశ మందిరం పైకప్పు మద్యభాగం గాలికి లేచిపోవడంతో ఇంతవరకు దానిని పట్టించుకున్న నాధుడే లేడు. అదేవిదంగా నేల కూలిన చెట్ల కొమ్మలు నరికి ఆసుపత్రి ఆవరణం చుట్టూ ఎక్కడ పడితే అక్కడ వేశారు. ఈ కలపను తొలగించకుండా ఉండటంతో మోడల్ ఆసుపత్రి కాస్తా మోడుబారిన ఆసుపత్రిగా మారింది. దీనికి తోడు ప్రతి రోజు వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం మంచినీటి వసతి కూడా లేకపోవడంతోపాటు మరుగుదొడ్ల వసతి లేకపోవడం విడ్డూరం. రోగులకు రక్త ,మూత్ర పరీక్షలు నిర్వహించాలంటే శుభ్రమైన బాత్రూంలు ఉండాల్సి ఉండగా, అవేమీ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఈ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా గుర్తించి నాటి గవర్నరన నరసింహన్ చేతులమీదుగా అనేక వసతులను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పుడు ఆ వసతులేవి కనిపించకపోవడం శోచనీయం. అంతేకాకుండా జిల్లాలో 24 గంటలు సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి ఒకటిగా అనాదినుండి కొనసాగుతోంది. కానీ మెడికల్ ఆఫీసర్ పోస్టు ఖాళీ ఉండటం, కిందస్థాయి సిబ్బంది ఖాళీలు భర్తీ చేయకపోవడంతోపాటు ఈ ఆసుపత్రిని పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. అదేవిదంగా ఆసుపత్రికి జనరల్ ఫండ్‌కూడా కేటాయించకపోవడంతో ప్రతి సమస్య పరిష్కరించడంకోసం ఉన్నతాధికారులుగానీ, ఆసుపత్రి సిబ్బంది కానీ ముందుకు రాకపోవడంతో ఆసుపత్రిలో సేవలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. గతంలో ఈ ప్రాథమిక ఆర్యోగ కేంద్రంలో ప్రసూతి కాన్పులు నిర్వహించి జిల్లాలో మంచి పేరు సంపాదించి హాస్పిటల్ ప్రస్తుతానిఇక ఎలాంటి ప్రసూతి సేవలు అందించకపోవడంతో బీద ,మద్యతరగతికి చెందిన అనేకమంది సూర్యాపేట ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వ్యయ ప్రయాసలతో గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించే ఉన్నతాధికారులు, ఆరోగ్య సిబ్బంది ఆసుపత్రిపై దృష్టి సారించకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌లాంటి రోగాలు వస్తాయేమోనని భయపడుతున్నారు. దీంతో గతంలో ఉన్న ఓపి కంటే ఇప్పుడున్న ఓపి సగానికి పైగా తగ్గిపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆసుపత్రి ఆవరణను శుభ్రపరిచి , ఆసుపత్రిలో రోగులకు మౌలిక వసతులు కల్పించాలని మండల, గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయాలి : కిసాన్ మోర్చా

*చౌటుప్పల్, జూలై 9 ప్రభాతవార్త*

రైతులు పండించిన అన్ని రకాల పంటలపై రూ.500 బోనస్, రైతులు తీసుకున్న రూ.2 లక్షల అన్ని రకాల పంట రుణాలను ఏక కాలంలో రుణమాఫీ చేయాలని పలువురు బిజెపి, కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆద్వర్యంలో మంగళవారం తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.3 లక్షల రుణ సదుపాయం, రైతు బరోసా రూ.15 వేలను అమలు చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్ హరిక్రిష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామనగోని శంకరయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి,



బత్తుల జంగయ్యగౌడ్, శ్రీనివాస్‌రావు, మునగాల అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, మండల, పట్టణ బిజెపి అధ్యక్షులు చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నాయకులు ఊడుగు వెంటకేశం, కట్ట కృష్ణ, కొండూరి దుర్గయ్య, తంగళ్ల వెంటకేశం, శ్రీశైలం, పబ్బతి శేఖర్ తదితరులున్నారు.

# రైతాంగ సమస్యలపై బిజెపి ధర్నా

*బీబీనగర్, జూలై 9 ప్రభాతవార్త*



రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆరోపిస్తూ బిజెపి కిసాన్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గాదె లింగారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఓవల్దాస్ రాజ్ కాలభైరవ, బిజెపి మండల సీనియర్ నాయ కులు బోయిపల్లి గోపాల్‌రెడ్డి, పిట్టల అశోక్, మండల ప్రదాన కార్య దర్శి కాసుల శ్రీకాంత్‌గౌడ్, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి రామ్ చందర్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బిట్ల రవి, ఉపాధ్యక్షులు గణేష్‌రావు, మండల కోశాధి కారి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు దేవయ్య, బిజెవైఎం ఉపాధయ క్షులు ప్రదీప్‌గౌడ్, వంశీ, అశోక్, బిజెపి మండల స్థాయి నాయకులు తదితరులున్నారు.

# తహాశీల్దార్ కార్యాలయం ముందు కిసాన్ మోర్చా ధర్నా

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 9 ప్రభాతవార్త*

రైతులకు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నారాయణపురం తహాశీల్దార్ కార్యాలయం ముందు ధన్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు రూ.500 బోనస్ ప్రకటించాలని, తక్షణమే రూ.15 వేల రైతు భరోసా అందించాలని, రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహాశీల్దార్ మమతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, బిజెపి జిల్లా



ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహ, నందగిరి జగన్, జక్కర్తి భిక్షం, వంగరి రఘు, బూస శ్రీను, కట్కూరి లక్ష్మీ వెంకటేశం, కోడూరు బీరయ్య, ఉష్కాగుల గిరిబాబు, వెలిజాల శ్రీను, బద్దం యాదయ్య, రాఉ, గంజి సునిల్, గూడూరు మంజునాథ్‌రెడ్డి, మారసాని సాయి, బద్దం ఆంజనేయులు తదితరులున్నారు.

# ఇందిరమ్మ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

*బీబీనగర్, జూలై 9 ప్రభాతవార్త*



బీబీనగర్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలని సిపిఎం ప్రజా సంఘాల ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిశీలించి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ కాలనీలో గత 20 సం.రాల నుంచి నిరుపేద కుటుంబాలు నివాసం ఉంటున్నారన్నారు. రోజు వారిగా పిల్లలు నడుచుకుంటూ వెళ్లాలంటే ఈ వర్షాకాలం సందర్భంగా దోమలు, విష పురుగులు పాములు సంచరిస్తున్నాయన్నారు. మౌళిక సదుపాయాలను కల్పించి కాలనీ వాసులకు మెరగైన వసతులు కల్పించాలన్నారు. రేషన్ బియ్యం కోసం 2 కిలో మీటర్లు వెళ్లాల్సి వస్తుందని, తక్షణం కాలనీల్లో అంగన్‌వాడి, రేషన్ షాపును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, కాలనీ వాసులు ఇరగదిండ్ల ఎల్లమ్మ, సూర కొమురయ్య, ఇరుగదిండ్ల గుడ్లను, ఎల్లమ్మ, దున్నపోతుల ఎల్లమ్మ తదితరులున్నారు.

# ఆయుర్వేద వైద్య శాలలో పర్మినెంట్ వైద్యులను ఏర్పాటు చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 9 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో పర్మినెంట్ వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం పర్మినెంట్‌గా వైద్యులను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో మందులను అందించాలని కోరుతూ గ్రామానికి చెందిన మందుల బాలక్రిష్ణ, పాశం ధర్మయ్య, ఏపూరి సతీష్, లక్ష్మయ్య, అంజయ్యలు ఆయుర్వేద ఆస్పత్రి కమిషనర్‌కు, సిఎం రేవంత్‌రెడ్డిలకు వేర్వేరుగా లేఖలను పంపారు.

# గ్రంధాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

*హాలియా, ప్రభాతవార్త. జూలై 9:*

అనుముల మండలం పంగవానికుంట తండాలో జెడీ పౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో కాళోజీ గ్రంధాలయాన్ని గురువారం ప్రారంభిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ నిర్వహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్స వ కార్యక్రమానికి పీపీఎస్ జెడీ లక్ష్మినారాయణ, మర్రి లక్ష్మణ్‌రెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, బుక్యా ప్రవీణ్‌సింగ్, డీఈవో బిక్షపతి, ఎమ్ఈవో బాలునాయక్, తహసీల్దార్ జయశ్రీలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ప్రారంభోత్స వం అనంతరం పంగవానికుంట తండాలోని శుభం పంక్షన్ హాల్‌లో విద్యార్థులకు జేడీ లక్ష్మినారాయణ మోటీవేషన్ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హాలియా, కొత్తపల్లి, తిరుమలగిరి అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠవాలల విద్యార్థులకు సకాలంలో ఉదయం 10 గంటల వరకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

# గంజాయి కేసులో ఆరుగురి అరెస్ట్

**- 235 గ్రాముల గంజాయి, 6 సెల్‌ఫోన్లు, ఒక కారు స్వాధీనం**
**- పరారీలో ఇద్దరు**



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 9 ప్రభాతవార్త** గంజాయి కేసులో ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సిఐ జి.చరమందరాజు మంగళవారం హుజూర్‌నగర్ సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన యువకులు వీరమల్ల ఉపేందర్, షేక్ రజీ అఫ్రోజ్, షేక్ యాసిన్, బత్తిని ఉమేష్, మీసా ల గోపి, చిల్లా వికాస్‌లు ఆరుగురు స్నేహితులని వీరు గంజాయి సేవించడంతోపాటు గత కొంతకాలంగా హుజూర్‌నగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అమ్ము తున్నారని తెలిపారు. ఇందులో 4 గురు యువకులు జూన్ 25న పట్టణానికి చెందిన నూకపంగు రాజుకు చెందిన టిఎస్ 08హెచ్ఎం 9251 నెంబర్ గల కారును అద్దెకు తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లోని అరకు ప్రాంతానికి వెళ్లి రూ.20 వేలు చెల్లించి 5 కిలోల గంజాయి తెచ్చారన్నారు. అందులో కొంత భాగం అమ్మి మంగళవారం పట్టణంలోని కాటమయ్య గుడి వద్ద స్నేహితులైన షేక్ యాసిన్, బత్తిని ఉమేష్‌లకు మరి కొంత గంజాయి అమ్ముతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు వెళ్లి అ క్కడ ఉన్న 6 గురు యువకులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 235 గ్రాముల గంజాయితోపాటు 6 సెల్‌ఫోన్లు, ఒక కారు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలో గంజాయి అమ్మినా, సేవించినా వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని సిఐ తెలిపారు. ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు 3 గంజాయి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి అమ్మేవారిపై పాత కేసులుంటే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో యువకులు పెడదారిన పడకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మత్తు మందుకు బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. ఎ వరైనా గంజాయి అమ్మినా, తాగినా తమకు సమాచారం అందిస్తే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ జి.ముత్తయ్య, ఏఎస్ఐ బలరాంరెడ్డి, సిబ్బంది సిహెచ్.నరేష్, ఎన్.వెంకన్న, ఎ.రాము, ఎస్.శ్రీను, డి.నాగరాజు, జి.శంభయ్య, గబ్రునాయక్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై దాడి.. చికిత్స పొందుతూ మృతి

*మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో కిరాణం, మద్యం విక్రయించే(బెల్ట్)షాప్ వద్ద పాత కక్షల నేపధ్యంలో ఓ యువకునిపై కుటుంబ సభ్యులు అంతా కలిసి విచక్షణ రహితంగా దాడి చేయగా చికిత్స పొందుతూ అ యువకుడు మృతి చెందిన ఘటనమంగళవారం చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన ముల్కపల్లి సతీష్‌కు అదే గ్రామ వాసి కుంచం విక్రమ్‌కు మధ్య సుమారు రెండు నెలల క్రితంగొడవ జరిగింది. అయితే ఈ విషయంలో రైస్‌మిల్ డ్రైవర్‌గా పనిచేస్తున్న వస్కుల జనార్థన్(34) సంతోష్‌కు సపోర్ట్ చేశాడని అరోపిస్తూఈనెల 7న రాత్రి సుమారు 8గంటల ప్రాంతంలో..గ్రామంలోని ఉమేష్ కిరాణం వద్ద కనిపించిన జనార్థన్‌తో గోడవకు దిగిన కుంచంవిక్రమ్ తల్లిదండ్రులు కుంచం శ్రీనివాస్, ఎల్లమ్మతో పాటు సోదరుడు అజిత్‌లకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఉమేష్ కిరాణం వద్దకు చేరుకున్న విక్రమ్ కుటుంబ సభ్యులంతా కలిసి జనార్థన్‌ను అక్కడే ఉన్న సిసి రోడ్డుపై పడేసి కాళ్లతో కడుపులో తలపై తన్నగా అతను తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు బంధువులు మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మంగళవారం మృతి చెందాడు. మృతుని సోదరుడు కొండల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

# బడ్డీ కోట్లు తొలగించ వద్దంటూ కమిషనర్‌కు వినతి

**కోదాడ ప్రభాతవార్త:**

పట్టణంలోని మండపం ఏరియా బడ్డీ కోట్లను తొలగించి తమను రోడ్డున పడేయవద్దంటూ పలువురు చిరు వ్యాపారులు బడ్డీ కోట్ల సంఘం నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు షేక్ నయీమ్, బొలిశెట్టి కృష్ణయ్యలు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలంలో మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తూ గత 50 సంవత్సరాల నుండి బడ్డీ కోట్లు వేసుకొని పేదలు ఉపాధి పొందుతున్నారని, ఇప్పటికిప్పుడు వారిని ఖాళీ చేయిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు ఇది ప్రభుత్వ భూమి కాదు అని వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించిన భూమి అని తాము లీజుకు తీసుకున్నాం ఖాళీ చేయాలి అంటూ వచ్చిన వారిపై ధర్నాలు, పోరాటాలు చేసి ఇంతకాలం ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న పేదలందరి పట్ల దయవుంచి మినీ




షాపులను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పాండురంగారావు, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ఎండి.మహమ్మద్, షేక్ దస్తగిరి, వేణుగోపాలరావు, జాఫర్, అబ్దుల్ రహీం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# నారు దశ నుంచే ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

**నడిగూడెం,జూలై09,ప్రభాతవార్త :**



వానాకాలం వరిసాగులో నారుమడి నుంచే ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ ములుగూరి గోపయ్య అన్నారు. మంగళవారం నడిగూడెంలో పలువురు రైతులకు సంబంధించిన వరి నారుమడులను ఆయన పరిశీలించారు. ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. కుటుంబ ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రకృతి వ్యవసాయం అవసరమని అన్నారు. రసాయన మందులు వాడకుండా సహజ సిద్ధ పద్దతులు పాటించాలన్నారు. నారుమడి రెండు సార్లు దున్నిన తరువాత భూమిపై వేపాకులు చల్లాలని అన్నారు. ఆకులను ఆరు నుంచి ఏడు రోజులు కుళ్ళనివ్వాలని అన్నారు. నాలుగు కిలోల వేపగింజల పిండి దమ్ములలో చల్లాలని, అవకాశం ఉంటే తొలి దుక్కితో జిల్లేడు, సీతాఫలం, తదితర ఆకులను కలిపి దున్నాలన్నారు. పక్క దీపపు పురుగులు, ఆకు చుట్టుపురుగు, గోదుమ రంగు, ఆకుమచ్చ, అగ్గి తెగులు, నారుమళ్ళను ఆశించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏఏ మందులు పిచికారి చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ ప్రభాతవార్త:**

పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, తిరొక్క పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ శ్రీకాంత్, ఉపేందర్, లక్ష్మీనారాయణ, తిరుమలరావు, నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ



కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్న దాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ చట్టాలపై అవగాహన

**నడిగూడెం,జూలై09,ప్రభాతవార్త :**



మండలంలోని బృందావనపురం గ్రామంలో మంగళవారం రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించారు. కోదాడ సివిల్ జడ్జి డాక్టర్ జె.శ్యాం కుమార్ మాట్లాడుతూ.. వ్యవసాయ చట్టాలను ఉపయోగించుకుని రైతులు తమ భూములను ఏ విధంగా కాపాడుకోవాలో న్యాయం చేయాలో వివరించారు. ప్రతి రైతు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. నకిలీ విత్తనాలపై జాగ్రత్త వహించాలన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భీమయ్య, తహసిల్దార్ హేమ మాలిని, ఎస్ఐ అజయ్ కుమార్, లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా శీతల పండుగ

**నడిగూడెం ప్రభాతవార్త:**

మండలంలోని ఏ క్లాస్ కాన్ పేట తండలో గిరిజనులు మంగళవారం శీతల పండుగను ఘనంగా జరుపుకున్నారు. కుల దైవానికి మొక్కలు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీరాలని వేడుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నడిగూడెం,జూలై09,ప్రభాతవార్త :**

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఖలీల్ అహ్మద్, అంజయ్య కోరారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు అయినా హెల్త్‌కార్డులు, కమ్యూనికేషన్ కాలాన్ని 12 సంవత్సరాలుగా పరిగణించాలని, నాలుగు పెండింగ్ డీఏలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ప్రదర్శనలో పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎంతో కాలంగా సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు.

# ప్రతి మహిళ ఆరోగ్యమే ఆరోగ్య మహిళ ప్రధాన లక్ష్యం

-త్రిపురవరం ప్రాథహిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు లక్ష్మీ ప్రసన్న

**అనంతగిరి ప్రభాతవార్త:** ప్రతి మహిళ ఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మంచి స్పందన ఉందని ప్రతి మహిళ వారి ఆధార్ కార్డు తీసుకుని వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరం ఉన్న వారిని పెద్ద ఆసుపత్రికి పరీక్షల నిమిత్తం పంపుతున్నట్లు డాక్టర్ లక్ష్మీప్రసన్న కోరారు. ఇప్పటివరకు ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 3676 మందిని పరీక్షించినట్లు, 505 మందిని అదనపు పరీక్షలకై జిల్లా ఆసుపత్రి పంపించారని తెలిపారు.



# చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి పూర్వ ప్రాథమిక విద్య తొలి మెట్టు

**కోదాడ ప్రభాతవార్త:**



చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి పూర్వ ప్రాథమిక విద్య తొలిమెట్టు అని కోదాడ అంగన్వాడీ ప్రాజెక్ట్ అధికారి పారిజాత అన్నారు. మంగళవారం స్థానిక సీడీపీఓ కార్యాలయంలో నడిగూడెం మండలం అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య వినూత్న పద్ధతుల్లో బోధించే అంశాలపై ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అంగన్వాడీల్లో పొందిన పూర్వ ప్రాథమిక విద్యతోనే చిన్నారులుపై తరగతుల్లో ప్రతిభావంతులుగా మారుతారన్నారు. అంగన్వాడీ టీచర్లు శిక్షణను సద్వినియోగం చేసుకొని అంగన్వాడీ కేంద్రాల్లో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు శ్రీలత, సూర్యకళ సృజన, సూపర్ వైజర్లు రజని, హబీబా బేగం, పోషణ అభియాన్ టీం ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు

**మునగాల ప్రభాతవార్త:**



గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీశైలం అన్నారు. మంగళవారం సీజన్ వ్యాధులు పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు వైద్య సిబ్బందితో మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. దగ్గు జలుబు సోకిన ఉన్న వారిని గుర్తించి టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న వర్షపు నీళ్లను ఆరు బయటికి వెళ్లే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడువాయి పల్లె దవాఖాన డాక్టర్ వైష్ణవి, పిహెచ్ఎనన శారద, ఏఎన్ఎం సుచరిత, ఆశా వర్కర్లు కలమ్మ, షఫీ, రునిషా, హుసేనమ్మ పాల్గొన్నారు.


# ఘనంగా శీతాల పండుగ

**మునగాల ప్రభాతవార్త:** మండలంలోని ఈదుల వాగు తండాలో శీతాల భవానీ పండుగను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ పూజారి లోక్యా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడిపంటలతో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని వర్షాకాలం ప్రారంభంలో పండుగను నిర్వహించ నున్నట్లు తెలిపారు. మహిళలు బోనాలను అమ్మవారికి సమ ర్పించి మొక్కలు చెల్లించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శివాజీ, లక్ష్మణ్,రాజు, వెంకన్న, సీతారాములు, సైదులు, మహిళలు పాల్గొన్నారు.



## భజన మండలి అధ్యక్షులు వల్లకాటి బాబురావు జన్మదిన వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర భజన మండలి అధ్యక్షులు వల్లకాటి బాబురావు జన్మదిన వేడుకలు శనివారం రాత్రి రాజాపేటలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జరిగాయి. ఈ సందర్భంగా పలువురు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఆలయంలోని దేవతామూర్తులకు మలకటి బాబురావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం బృందం పాండు, వెంకటేష్, ఉపేందర్, బెజగం, లింగమూర్తి, శ్రీనివాస్, సంతోష్, సిద్ధులు, శివరాజు, వెంకటేష్, గణేష్, హరినాథ్, నగేష్, శ్రీనివాస్, వివేక్, నాగభూషణం, బిర్రు సుదర్శన్, ఆడెపు శేఖర్, నంగునూరు రాజు, బెజగం చంద్రశేఖర్, నంగునూరు సోమయ్య, నాళ్ళ శేఖర్, చిన్నం చంద్రశేఖర్, ఉప్పల రమేష్ తదితరులు సత్కరించారు.

## కారుణ్య నియామకాలను అమలు చేయాలని కలెక్టర్‌కు వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*

వీఆర్ఏల విషయంలో 61 సంవత్సరాలు పైబడిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు అమలు చేసి కుటుంబాలను ఆదుకోవాలని, 61 సంవత్సరాలుపైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులు మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా రాజాపేట మండలంలోని పలువురు విలేకరులతో మాట్లాడారు. 81,81 జీవో ప్రకారం 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులు ఉన్నారని, గత సంవత్సరం నవంబర్ 21వ, తేదీ హైకోర్టు బెంచ్ ఉత్తర్వుల ప్రకారం జీవో 81 స్టే ఎత్తి వేశారని చెప్పారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబాలను కారుణ్య నియామాల ప్రకారం పడుకోవాలన్నారు. ఎర్ర గోకుల లావణ్య జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూలై 9 ప్రభాతవార్త*



ఎబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దూసారి శివసాయి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎబివిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొండ శివసాయి, బూసిరెడ్డి మధు, పెండెం సంతోష్, గట్టు పవన్, కొయ్యడ ఉదయ్ తదితరులూన్నరు.

## సీతక్కకు ఎడ్లబండిని బహుకరించిన నాశిరెడ్డి

**మంగపేట జూలై౯, ప్రభాతవార్త** మంత్రి సీతక్క జన్మదినం సందర్భంగా జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్, రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ నాయకులు నాశిరెడ్డి సాంబశివారెడ్డి వ్యవసాయానికి చిహ్నమైన ఎద్దుల బండిని బహు కరించి సీతక్కపై ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నారు. ఎడ్ల బండిని సీతక్క చూసి సంతోషించి అభినందించారు. ఈకార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, వికాస్ అగ్రిఫౌండేషన్ ప్రతినిధులు పచ్చి పులుసు నరేష్, తిరుపతిరావు, ప్రసాద్, కాంగ్రేస్ నాయకులు పొనుగోటి చందర్‌రావు, కట్టం సాయి, పసుపులేటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో ముందస్తు రక్షణ చర్యలపై సమీక్ష

*ఏటూర్‌నాగారం, జూలై 09, ప్రభాతవార్త:*



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం వరద ముంపు గ్రామాల ముందస్తు రక్షణ చర్యలపై ఎంపిడివో రాజ్యలక్ష్మీ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ వరద ముంపు గ్రామాల్లో ముందస్తు రక్షణ చర్యలుగా వరద ముంపు గ్రామాల్లోని గర్భిణీ స్త్రీల వివరాలు మరియు 100 శాతం వికలాంగుల, వయో వృద్ధుల వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. వివరాలు సేకరించడం వల్ల వరదల సంభవించినట్లయితే ముందస్తుగానే వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సులభతరంగా ఉంటుందని ఆమె అన్నారు. వరదలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వరద ముంపు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్, పీఆర్ ఏఈ భిక్షపతి, ఇరిగేషన్ ఏఈ రమేష్, మండల పంచాయతీ అధికారి కుమార్, మెడికల్ ఆఫీసర్ సుమలత, అభినవ్, సీడీపీవో హేమలత, పంచాయతీ కార్యదర్శులు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కళాశాల విద్ధార్ధినికి సన్మానం

### సైకిళ్ళను అందించిన మంత్రి సీతక్క



**మంగపేట జూలై౯, ప్రభాతవార్త** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క జన్మదినాన్ని పురష్కరించుకుని గత మార్చి2024 సంవత్సరంలో వార్షిక పరీక్షల్లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వీతీయ సంవత్సరాల్లో ములుగు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన విధ్యార్ధినీ ములుగులోని విధ్యార్ధులకు ఇంచర్ల ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో సైకిళ్ళు అందించారు.మంగపేట మండల కేంద్రంలో ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన షేక్ సనా ధ్వీతీయ సంవత్సరం విధ్యార్ధిని 1000-967మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రధమ స్థానం సాధించడంతో వారికి సైకిళ్ళు అందించి సీతక్క అభినందించారు. ఈకార్యక్రమంలో ఇంటర్ విధ్యాఅధికారి పుల్ల ఖడ్గం వెంకటేశ్వర్లు, కళాశాల ప్రధానా చార్యులు గూళ్ళ వెంకటయ్య, తెలుగు ఉపన్యాసకులు బండాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె వ్యాధులు, బిపిపై కార్మికులకు అవగాహన

**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి వైద్య ఆరోగ్య విభాగం డిప్యూటీ సిఎంఒ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీస్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు గుండె సంబంధించిన వ్యాధి, బిపి, మధుమేహం వ్యాధి, బిపి యొక్క లక్షణాలు, దుష్ప్రబావాలు, నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్, డాక్టర్ కె.భాస్కర్ కాంట్రాక్టు కార్మికులకు అవగాహన కల్పించి, ఇసిజి, బిపి టెస్ట్‌లను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 120 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఈ సందర్భంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, గని మెనేజర్ అనిల్ గబాలే, గని సేఫ్టీ అధికారి పొనగోటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ రవీందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్, డాక్టర్ కె.భాస్కర్, ఇతర అధికారులు తదితరులున్నారు.

## ఎమ్ఆర్‌పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

*హాలియా, ప్రభాతవార్త. జులై 9:*



ఎమ్అర్‌పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా ముది గొండ వెంకటేశ్వర్లును నియమిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్‌మాదిగ పేర్కొన్నారు. ఈసందర్భంగా మంగళవారం వెంకటేశ్వర్లుకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాటా డుతూ జిల్లాలో ఎమ్అర్‌పీఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తాననన్నారు. తన నియామాకానికి సహాకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలో ఏబీవీపీ 76వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు సాయికిరణ్ మాట్లాడుతూ.. జాతీయ పునర్ నిర్మాణమే లక్ష్యంగా జాతీయత మా ఊపిరి, దేశభక్తి మా ప్రాణం అనుక్షణం మా కణం కణం భారత్ మాతకి అర్పణం ఇస్తామంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో కట్కూరి గణేష్, కందుకూరి వేణు, లోకుల మధు, బానోతు విజయ్, జూపల్లి ఉదయ్, బానోతు నరేందర్, డొంకేని వంశీ, ఆకుల దుర్గ, పాముల రాజు పాల్గొన్నారు.

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం షాబునగర్‌లో మంగళవారం ఒన్‌టౌన్ పోలీసులు 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. సిఐ సుధాకర్‌తెలిపిన వివరాల ప్రకారం..షాబునగర్‌కాలనీకి చెందిన అవదారపు రాము అనే వ్యక్తి ఇంట్లో పిడిఎస్ బియ్యం నిల్వ చేసినట్లు అందించిన సమాచారం మేరకు దాడులు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 72 బస్తాల్లో 30 క్వింటాళ్లపిడిఎస్ బియ్యం పట్టుబడినట్లు పేర్కొన్నారు. బియ్యం స్వాధీనం చేసుకొని రాముపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లోఎస్ఐ శ్రీనునాయక్, హెడ్‌కానిస్టేబుల్ సైదానాయక్‌లున్నారు.

## ఘనంగా సీత్లా భవాని వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రకృతిని పూజించే పండుగయిన సీత్లా భవాని వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండలం జగదాంబతండాలో ఘనంగా జరిగాయి. గిరిజనుల పశుసంపద రక్షణ, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుండి జరుపుకునే సీత్లా ఉత్సావాన్ని గోర్‌బంజారులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సీత్లా వేడుకలలో భాగంగా అమ్మవారికి నైవేధ్యాలు సమర్పించి వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని ప్రార్ధించారు. సీత్లా పండగ రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంఘనాయకుడు అజ్మీరా భాస్కర్ ఈ సందర్భంగా కోరారు. సీత్లా భవాని వేడుకలలో పలువురు గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాలను సాధిస్తాం

-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నిర్దేశించుకున్న వనమహోత్సవ లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా తప్పనిసరిగా సాధిస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుంచి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి జిల్లా ఉన్నతాధికారులతో వనమహోత్సవం, మహిళ శక్తి, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, అమ్మ ఆదర్శపాఠశాల, మైక్రో ఎంటర్ప్రైజస్, ప్రజాపాలన కార్యక్రమంలో చేపట్టినపథకాల అమలు,ఫెర్టిలైజర్స్, ధరణి, బదిలీలు వంటి 17అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా చేపడుతామన్నారు. మహిళాశక్తి పథకం పటిష్టంగా అమలు పరిచేందుకు ముందస్తుగా సెర్ఫ్ మహిళతో బ్యాంకర్లతో అవగాహన సమావేశం ఏర్పాటుచేశామని, 460వీఓలతో ప్రతీ వీఓకు 25యూనిట్స్ ఎంపికకు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు నెలకొల్పుకునేందుకు గుర్తించిన 125యూనిట్ల వివరాలు అందించామన్నారు. మీసేవా కేంద్రాలు, పాడిపరిశ్రమ, కోళ్లపరిశ్రమ, క్యాంటిన్‌ల ఏర్పాటు, సోలార్ ప్లాంట్స్ నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రజాపాలనలో లబ్ధిదారులకు అందించినా గృహజ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ పథకం విజయవంతంగా కొనసాగేలా అమలు తీరును పర్యవేక్షించాలన్నారు. మహిళా శక్తి కింద పథకాలను చేపట్టేందుకు రుణాలు ఇవ్వడమే కాకుండా ఒకరోజు వర్క్‌షాప్ ఏర్పాటు చేసే మహిళలకు శిక్షణ ఇవ్వాల న్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై నిర్మూలనకు ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీసీఈఓ అనిల్‌కుమార్, డీఆర్‌డీఓ మొగులప్ప, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నిర్దేశించిన 2023-24 వానాకాలం, యాసంగి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లాల రైస్ మిల్లర్‌లతో వానాకాలం లక్ష్యంతోపాటు యాసంగి లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24వానాకాలం సీజన్‌లో 80వేల 864మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి అయ్యిందన్నారు. అందుకుగాను 69శాతం బియ్యం డెలివరీ చేయడం జరిగిందన్నారు. యాసంగి 1,27,089మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతికి 19శాతం బియ్యం డెలివరీ చేశారని మిగతా లక్ష్యం సత్వరమే పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్‌రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతీరోజు లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎఫ్‌సీఐ డీఎం ప్రకరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, సివిల్‌సప్లయ్ డీఎంప్రసాద్, డీటీ శ్రీనివాస్, దేవా, మిల్లర్లు అధ్యక్షులు బజ్జూరి జయహరి, బెల్ది వెంకన్న, రామిని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీచేసిన ఎంపీఓ

తరిగొప్పుల, జూలై 9 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇటీవల అస్వస్థతకు గురైన విద్యార్థిని విషయం తెలుసుకున్న మండల ఎంపీఓ మిస్బా ఆలం పాఠశాల పరిసరాలను, వంటగదిని మంగళవారం సందర్శించి తనిఖీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మూత్రశాలలు, స్నానపుగదులు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని, విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యతగా అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఎస్ఓ రజిత, టీచర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు

పాలకుర్తి, జూలై 9 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మన ఊరు మన కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పరిష్కారం కాని సమస్యలన్నింటిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరిష్కరించేందుకు కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఎక్కువగా ఉందని, ఎస్సీ కాలనీలో సీసీరోడ్ల నిర్మాణంతోపాటు తుమ్మలబావి నుంచి పాటిమీది తండాకు వెళ్లేందుకు మధ్యలో బ్రిడ్జి నిర్మాణం, కోమటిచెరువు నుంచి బ్రాహ్మణగుట్ట తండావరకు రోడ్డు నిర్మాణం, గుట్టకింది తండాలో సైడ్‌కాలువ, డబుల్ బెడ్‌రూం ఇండ్ల సమస్యతోపాటు కోతులు, కుక్కల బెడద నివారణపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి నివేదిక అందచేస్తామన్నారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ గుగ్గిళ్ల ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు నల్లమాస రమేష్, మండల నాయకులు భూమరంగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, కోలావేణు, కున్సోత్ రవి, గణేష్ పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :



విద్యార్థి సంఘాల నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సెయింట్‌మేరీస్ పాఠశాల డైరెక్టర్ తుమ్మ భాస్కర్‌రెడ్డి, హెడ్మాస్టరన జైమాన్ థామస్ అన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దకందుకూరు గ్రామానికి చెందిన జోగు అజయ్ తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడని, విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 6వ తేదీన తల్లిదండ్రులు తమ పాఠశాల నుంచి ఔటింగ్ తీసుకెళ్లగా అదేరోజు తిరిగి సాయంత్రం అజయ్ తన తండ్రితోపాటు మామను వెంట బెట్టుకుని పాఠశాలకు వచ్చారని వారు తెలిపారు. పాఠశాలకు వచ్చిన సమయంలో అజయ్ తండ్రి, మామ మద్యం సేవించి వచ్చారని, ఆ సమయంలో అజయ్‌తోపాటు తాముకూడా పాఠశాల లోపలికి వస్తామని, తమ బంధువుల అబ్బాయి కూడా ఇక్కడే చదువుతున్నాడని అతడిని బయటకు పంపించాలని కోరుతూ పాఠశాల గేటు ఎదుట హాస్టల్‌వార్డెన్‌తో గొడవకు దిగారని తెలిపారు. దీంతో కొంతమంది ఏబీవీపీ స్టూడెంట్ నాయకులు మరుసటి రోజు ఉదయం పాఠశాల ఎదుట విద్యార్థితోపాటు తల్లిదండ్రులను మెడపట్టి బయటకు పంపడం సరికాదని పాఠశాల సిబ్బందిపై దుర్భాషలాడారని,అలాగే కోపోద్రిక్తులైన వారు తమ పాఠశాలలోని ఫర్నీచర్, పూలమొక్కల కుండీలను ధ్వంసం చేశారని భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈవిషయమై జనగామ పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. కాగా, వారిపై పలు సెక్షన్‌ల కింద కేసునమోదు చేసినట్లు సమాచారం.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరి కృషి

-అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తమవంతు కృషిచేయానలి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల ంలోని కొడ్వటూరు గ్రామం లో వనమహోత్స వం పురస్కరించుకుని వారు మొక్కలు నాటారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడకు ఎంతోముఖ్యమని అన్నారు. పచ్చని తెలంగాణకు మనం ప్రతీనబూనాలన్నారు. వన మహోత్సవంలో అన్నివర్గాలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురామకృష్ణ, ఏపీవో కృష్ణ, ప్రధానోపాధ్యాయులు అరుంధతి, ఏఈ హన్మంత్, నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, కార్యక్రమంలో టీఏ, పీఎస్, ఎఫ్‌ఏ, వీఓఏలు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 12క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :



అక్రమంగి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తున్న పలువురిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు జనగామ పట్టణంలోని కుర్మవాడలో రేషన్‌కార్డు దారుల నుంచి పీడీఎస్ బియ్యంను కొనుగోలు చేస్తున్న కండిగడ్డ తండా ఆలేరుకు చెందిన బానోతు తిరుపతి, అతని తల్లి బానోతు భద్రమ్మ లను ఎస్ఐ సృజన్‌కుమార్ సోమవారం రాత్రి పట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా డీటీ శ్రీనివాస్ తగుచర్యకోసం అప్పగించగా వారి నుంచి 12క్వింటాళ్ల బియ్యం (32)బస్తాలను స్వాధీనం చేసుకుని ప్రజాపంపిణీ నిత్యావసరాల చట్టం ప్రకారం కేసునమోదు చేయడం జరిగిందన్నారు.

## ముగిసిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ

జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :

ఎంసెట్ -24 సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ మంగళవారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్సయ్య తెలిపారు. మొదటిరోజు ఈనెల 6వ తేదీన 310మంది విద్యార్థులు పాల్గొనగా, రెండవరోజు 7వ తేదీన 300విద్యార్థులు, మూడవ రోజు 8వతేదీన 300మంది, చివరి రోజైన 9వ తేదీన 200మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. మొత్తం నాలుగురోజులలో 1110మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో డాక్టర్ ఎస్.రాజేష్‌కుమార్, డాక్టర్ ఎ.రవీందర్‌నాయక్, వై.గణేష్, టి.కరుణాకర్, సిహెచ్.మోహన్, జి.కల్పనా, ఎస్.ప్రసన్న, లక్ష్మి, వై.కళావతి, సుజాత పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ బెల్ అందజేసిన గొట్టెకనకయ్య

బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు అండగా నిలువాలని పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొట్టె కనకయ్య అన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.10వేల విలువైన ఎలక్ట్రానిక్ బెల్‌ను మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రం, పృథ్వీరాజ్,యాదగిరి, బాలరాజు, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# యాదమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే వేముల ఘన నివాళి



**చిట్యాల రూరల్, జులై 9, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్‌కాటం వెంకటేశం మాతృమూర్తి కాటం యాదమ్మ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ గ్రామంలోని యాదమ్మ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడు వెంకటేశంను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నరసింహ, పట్టణ అధ్యక్షుడు చిన్న మల్లయ్య, సిపిఎం నాయకులు జిట్ట నగేష్, లడే రాములు, కాంగ్రెస్ నాయకులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, మాద యాదగిరి, ఆవుల యాదయ్య, పల్లపు బుద్ధుడు, గాదగోని కొండయ్య, కేతేపల్లి సుందరయ్య, గంట్ల నర్సిరెడ్డి, పిశాటి మాదవరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, అంతటి నరసింహగౌడ్, అద్దెల లింగారెడ్డి, ఆవుల యాదయ్య, దుబ్బాక అమరేందర్‌రెడ్డి, చెరుకు స్వామి, గోపగోని నరసింహ, తాడూరి రామచంద్రం, బొడిగె స్వామి, బెల్లి సత్తయ్య, గడకారి సైదులు, కాటం సత్తయ్య, గోలి గణేష్, సత్తిరెడ్డి, నీలకంఠం లింగస్వామి, నూతి వెంకన్న, తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, ఆవుల సుందర్, రాసమల జానయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం



..పోస్టర్ ఆవిష్కరణ

**నూతనకల్,9జులై,ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ విద్యార్థుల హక్కుల కోసం ఉధ్యమించే ఏకైక విద్యార్థి సంఘం పిడిఎస్‌యు అని ఆ సంఘం డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు,పాఠశాలకు వస్తున్న విద్యార్తులకు విప్లవ స్వాగతం తెలియజేస్తూ విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉధ్యమిస్తూ వారి హక్కులకోసం పోరాడుతున్న సంఘం పిడిఎస్‌యు అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, గత సంవత్సరంలో ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వాటిని వెంటనే విడుదల చేయాలని ,హాస్టల్,కాలేజి,స్కూల్స్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలిని, హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఉధ్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు సాయి,గణేష్, అప్సర్, పందు, చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన దేవరకొండ ప్రెస్‌క్లబ్ సభ్యులు



**దేవరకొండ, జులై 09, ప్రభాతవార్త:**

దేవరకొండ ప్రెస్‌క్లబ్ నూతన కమిటి సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను పట్టణంలో స్థానిక మార్కెట్ యార్డులో ఉన్న ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మా నించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా ఏర్పడిన ప్రెస్‌క్లబ్ సభ్యుల ను శాలువాతో సన్మానించి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, అలాగే ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల సంక్షేమ కోసం వారికి సంబంధించిన సమస్యలను పరిష్కారిస్తామన్నారు. అదేవిధంగా జర్నలిస్టులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు గిరిధర్‌రావు, అధ్యక్షులు వైయస్ కరుణాకర్, ఉపాధ్యక్షులు జూలూరి వెంకటయ్య, ముదిగొండ రామదాస్, సింగం నారాయణ, ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివప్రసాద్, కోశాధికారి అవిరినేని శ్రీపతిరావు, సహాయ కార్యదర్శి దర్శన విష్ణు, ప్రచార కార్యదర్శి ముసిని అంజన్, కార్యవర్గ సభ్యులు కురుమేటి వెంకటేష్, పగిడిమర్రి యాదగిరి, కర్నాటి సైదులు, బొడ్డు మల్లేష్, ఇలియాస్ బాబా, తీరందాస్ వెంకటేశ్వర్లు, దువ్వ ప్రవీణ్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# యల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి

**నూతనకల్,9జులై,ప్రభాతవార్త:**

తిరుగమల్ల యల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెసన పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు తిరుగమల్ల పరమేష్, రమేష్‌ల తండ్రి తిరగమల్ల యల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా,వారి భౌతికకాయానికి మండల పార్టీ అధ్యక్షులు పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మడ్డి లింగయ్యగౌడ్, మాజి సర్పంచ్ గోరుగంటి ఉషా రామకిషన్‌రావు,కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లెద్దు నాగయ్య,మార్కెట్ కమిటి డైరెక్టర్ కారింగుల ఏకస్వాయిలు,మాజి ఎంపిపి గోరుగంటి మోహన్‌రావు, నూకబత్తిని జానయ్య,సీనియర్ నాయకులు జహంగీర్, జటంగి గణేష్ యాదవ్,బొల్లెద్దు నాగయ్య,బొప్పని పాపయ్య,బోయిన్ల భాగ్యం,తదితరులు పాల్గొన్నారు.

# సోమయ్య మరణం పార్టీకి తీరని లోటు

**నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త**

మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) పార్టీ సనియర్ నాయకులు ఎట్కూరి సోమయ్య (75) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని జిల్లా కమిటి సభ్యులు ఎస్‌ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన మృతదేహంపై ఎర్రజెండాను కప్పి జోహార్లు అర్పించారు. గత 40 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలలో ఉద్యమాలలో ప్రజా సమస్యలపై పోరాటం చేశారని అన్నారు. కార్య క్రమంలో పార్టీ మండల కమిటి సభ్యులు నీరుడు కృష్ణారెడ్డి, కల్లూరి కంటమహేశ్వరం, కల్లూరి బాలరాజ్, లింగయ్య మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అరూరి శ్రీశైలం

**చిట్యాల రూరల్, జులై 9, ప్రభాతవార్త:**



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీలు మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్కను నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరూరి శ్రీశైలం ప్రజాపతి హైదరాబాదు లోని ప్రజాభవన్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని భగవంతున్ని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు.


# వేణుగోపాలుని సన్నిధిలో సప్తాహ దీక్ష

**నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త**

ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపిల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో గత శ్రీహరిహర వేదస్మార్త సాంచరాత్ర ఆగమ పాఠశాల ప్రిన్సిపల్ చేబియ్యం రాగవ శర్మ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఘనసారి బ్రహ్మత్వం లో ఈ నెల 15 నుండి 21 వరకు సుదర్శనయాగ సహిత రుద్రయాగం, శ్రీకృష్ణ యజుర్వేద క్రమ స్వస్తి పూర్వక సంపూర్ణ వేద పారాయణం, ఋగ్వే దదసారాయణం సప్తాహ దీక్షతో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవిల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కంచికామకోఠి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి ఆశీస్సులతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతి రోజు హోమములు నిర్వహించి 21వ తేది గురుపౌర్ణమి రోజున పూర్ణాహుతి ఉంటుందని, పూజాది కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పాల్గొనాలని వారు సూచించారు. మరిన్ని వివరాలకు చరవాణి 9182806945, 8978981989ల పై సంప్రదించాలని కోరారు.

# బండ నరేందర్ రెడ్డికి ఘన సన్మానం

**నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త**



నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రజలకు సేవలందించిన తాజా మాజి జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ తాజా మాజి అధ్యక్ష, ఉపాధ్యక్ష మరియు ప్రాదేశిక సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో తాజా మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి , ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, నాయకులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ , ప్రజ్ఞాపురం రామకృష్ణ తదితరులు ఆయనను సన్మానించారు.

# గురుకుల పాఠశాలలో ప్రభుత్వ మోనోని విధిగా పాటించాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు ఉచిత వసతితో పాటు నాణ్యమైన మెరుగైన విద్య భోజనాన్ని అందించే గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వ మోనోను విధిగాపాటించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలను మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్). మండల విద్యాశాఖ అధికారి బాలాజీనాయక్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకుఅందిస్తున్న అల్పాహారంలో నాణ్యత, పోషక విలువలు లేని అల్పాహారం అందించడం పట్ల హాస్టల్



సిబ్బంది, ప్రిన్సిపల్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న అల్పాహారం వస్తువుల వివరాలతో కూడిన సమగ్ర సమాచారం తనకు ఇవ్వాలన్నారు. అనంతరం హాస్టల్‌పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడిన మరుగుదొడ్లు లేవని, పారిశుద్ధ్యంలోపించడంతో దోమల వ్యాప్తి అధికంగా ఉండి రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి రోజు శానిటేషన్ చేయాలని, బోధన, బోధనేతర సిబ్బంది సమయపాలన పాటించి ఉదయం ప్రార్థన సమయంలో విధిగా హాజరయ్యేలా చూడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్య ంవహిస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ విద్యను సద్వి నియోగం చేసుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. తాను రాజకీయ నాయకుడిగానే కాకుండా సామాజిక కార్యకర్తగా సమాజ సేవా కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నానని ఎలాంటి సమస్యలున్న తమకు నేరుగా ఫోన్ చేయవచ్చున్నారు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 9 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహా లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, గోవింద రెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాఘునాధపురం శ్రీ వెంకటేశ్వర భజన మండలి వారిచే భజన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి రఘునాధపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం వారిచే భజన కార్యక్రమం జరిగింది. మొదటగా గణనాధుని పాటతో ప్రారంభించి సాంప్రదాయ దుస్తులతో సకల దేవత మూర్తులను కొలుస్తూ అనేక పాటలు రెండు గంటలకు పైగా పాడుతూ భజన చేశారు. అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో భక్త బృందం పాల్గొన్నారు. చివరగా మంగళహారతి పాటతో భజన కార్యక్రమం ముగించగా, అధ్యక్షులు బాబురావు జన్మదిన సందర్భంగా పాల్గొన్న వారందరూ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం మఠం పూజారి మహంత్ మఠంల రామేశ్వర్ దాస్ పూజలు నిర్వహించారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. రఘునాధపురం భజన భక్త బృందానికి శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి చేనేత శాలువాతో సత్కరించారు. ఇటీవల జరిగిన లక్ష లక్ష్మీ గణపతి విభూది ప్రసాదాన్ని అందజేశారు. దాత నల్ల శేఖర్ పద్మ దంపతులు భజన బృందానికి పెన్నులు అందజేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రఘునాధపురం బృందం బాబురావు, పాండు, వెంకటేష్, ఉపేందర్, బెజగం లిగమూర్తి, శ్రీనివాస్, సంతోష్, సిద్ధులు, శివరాజు, వెంకటుష్, గణేష్, హరినాధ్, నగేష్, శ్రీనివాస్, వివేక్, నాగభూషణంలను బిర్రు సుదర్శన్, ఆడెపు శేఖర్, నంగునూరు రాజు, బెజగం చంద్రశేఖర్, నంగునూరు సోమయ్య, నాళ్ళ శేఖర్, చిన్నం చంద్రశేఖర్, ఉప్పల రమేష్ తదితరులు సత్కరించారు. తీర్ధ ప్రసాద వితరణ, ఆశీర్వచనంతో కార్యక్రమం ముగిసింది.

# శాలిగౌరారం నూతన ఎస్ఐగా సైదులు

శాలిగౌరారం ప్రభాతవార్త:





శాలిగౌరారం మండల నూతన ఎస్ఐగా డి.సైదులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. దేవరకొండ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన సైదులు శాలిగౌరానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ వాసా ప్రవీణ్‌ను ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్మెంట్ చేశారు.

# వాడపల్లిలో శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామిని కలిసిన షాయి కిరణ ఆచార్యులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాస్థానం అర్చక స్వాములు షాయి కిరణ ఆచార్యుల గురువు శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి మంగళవారం శ్రీ పంచనారసింహ క్షేత్రాలలో ఒకటైన వాడపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వస్తున్న సందర్భంలో స్వామివారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికేందుకు మంగళవారం షాయి కిరణ ఆచార్యులు వాడపల్లికి వెళ్లారు. వాడపల్లి పంచ నరసింహ క్షేత్రంలో శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామికి పూర్ణకుంభంతో వేద మంత్రోచ్చారణతో ఆలయంలోకి ఘనంగా స్వాగతం పలికి స్వామివారి మంగళ శాసనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా షాయి కిరణ ఆచార్యులు మాట్లాడుతూ.. శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి వద్ద వేద విద్య అభ్యాసం నేర్చుకోవడం జరిగిందని తెలిపారు. వాడపల్లి దేవస్థానం పిలుపుమేరకు వెళ్లి శ్రీ స్వామివారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారిని మా గురవర్యులను కలిసి వారి మంగళ శాసనాలు తీసుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.

## వార్త ప్రభావం

# పారిశుధ్యం కోసం చర్యలు చేపట్టిన ఆలేరు మున్సిపల్ కమిషనర్

ఆలేరు ప్రభాతవార్త:





వార్త

నిర్లక్ష్యం వహిస్తున్న ఆలేరు మున్సిపల్ కమిషనర్

ఆలేరు మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం కోసం కమిషనర్ మంగళవారం స్పందించి చర్యలు చేపట్టారు. వార్త దినపత్రికలో ప్రచురితమైన నిర్లక్ష్యం వహిస్తున్న ఆలేరు మున్సిపల్ కమీషనర్ అనే వార్తకు స్పందించి సమస్యలు ఉన్న చోట నివారణ చర్యలు చేపట్టారు. ఆలేరు మున్సిపల్ వైస్ ఛైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ సమస్యలను గత నాలుగు నెలల నుండి కమిషనర్‌కు చెబుతున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో వార్త దినపత్రిక ద్వారా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కమీషనర్ మురికి ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి, అవసరం ఉన్న చోట ఫినాయిల్ చల్లి, మురికి కాల్వలలో చెత్తను తొలగించడం, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టారు. దీంతో ఆలేరు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

నూతనకల్,9జులై,ప్రభాతవార్త:

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ప్రత్యేక అధికారి అశోక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బక్క హేమ్లా తండా గ్రామంలో ప్రత్యేక అధికారి అశోక్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని, అది మనందరి బాధ్యత అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ పాతులోతు పద్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కార్యకర్తలు నిరుత్సాహపడొద్దు

..మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

..అభివృద్ధి పనులు కొనసాగించకపోతే నిరసనలు తప్పవు



**చండూరు,9జులై,ప్రభాతవార్త:**

టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనంత మాత్రాన కార్యకర్తలు నిరుత్సాహ పడుతుందని మునుగోడు మాజి శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాజి ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజి జడ్పీటిసి, సర్పంచులు, ఎంపిటిసిలను,చైర్మన్‌లనుపూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటుందని నిరుత్సాహానికి లోనుకావద్దని అన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు బిఆర్ఎస్ పార్టీ ఎంతగానే కృషి చేసిందని నేడు గ్రామాల్లో సిసి రోడ్లుగాని,చెరువుల పునరుద్దరీకరణ,నేడు తెలంగాణ రాష్ట్రాన్ని దాండియా బండాగారంగా నిలిపింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికోసం 572 కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడిప నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి,టిఆర్ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని కమీషన్‌ల కోసం పనులు ఆపుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.పది రోజుల్లో అభివృద్ధి పనులు మొదలు పెట్టకపోతే ధర్నాలు,నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కల్లుగీత కార్పోరేషన్ మాజి చైర్మన్ పల్లె రవికుమార్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతిరెడ్డి,మాజి జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,మాజి ఎంపిపి అవ్వారి గీత శ్రీనివాస్,మార్కెట్ కమిటి మాజి చైర్మన్ గుర్రం మాధవి వెంకట్‌రెడ్డి, మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న,కొత్తపాటి సతీష్,ఎంపిటిసిలు గొరిగె సత్తయ్య,చెరుపల్లి భాస్కర్, కావలి మంగమ్మ ప్రసాద్, పెందుర్తి వెంకటమ్మ,సర్పంచులు మెండు ద్రౌపతమ్మ, వెంకట్‌రెడ్డి, ఇడెం రోజా, పంకేర్ల పద్మ,నాయకులు ఉజ్జిని అనిల్ రావు, మధు సూదన్‌రావు, బొడ్డు సతీష్,కురపాటి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ కళ్యాణ చక్రవర్తికి ఘనంగా సన్మానం

...వాకర్స్ కమిటి

**చండూరు,9జులై,ప్రభాతవార్త:** చండూరు వాకర్స్ కమిటి అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ డిఎంహెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కళ్యాణ చక్రవర్తిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బోయపల్లి హనుమంతు,కేసాని కర్ణాకర్‌రెడ్డి,పందుల సత్యంగౌడ్,నర్సింగ్ నరసింహ, వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, బుచ్చాల ప్రవీణ్,సోము కృష్ణ,వాసా రాంబాబు,పోమ ప్రవీణ్; మాదగోని ప్రతాప్,నక్కపోతు రాజు,మాదగోరని శేఖర్,కారింగ్ రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ వ్యవస్థను ప్రవేశపెట్టాలి



..ఎమ్మెల్యేకు వినతి

**చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:**

రాష్ట్ర విఆర్‌వోల జెఏసిల పిలుపుమేరకు జిల్లా విఆర్‌వోల జెఏసి కమిటి ఆధ్వర్యంలో విఆర్‌వోల సమస్యల పరిష్కారానికి మంగళవారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్‌కు విఆర్‌వోలు వినతి పత్రం అందజేశారు.ముఖ్యమంత్రి ,రెవెన్యూశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.గత ప్రభుత్వం అశాస్త్రీయ పద్దతిలో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడం,ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో విపత్కర పరిస్థితులు నెలకొన్నప్పుడు సమస్యలు పరిష్కరించడానికి ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదిక చేరవేసే అధికారి లేరని వాపోయారు. సంక్షేమ పథకాల అమలులో అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని, రెవెన్యూశాఖలో సరపడా ఉద్యోగుల సంఖ్య ,గ్రామ రెవెన్యూవ్యవస్థ,ముఖ్యంగా విఆర్‌వోలు లేక ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని,గతంలో ఇలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలో కాపాడగలిగామని,నేడు గ్రామ స్థాయిలో అధికారులులేక ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని, రైతులు, ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే విఆర్‌వోలే కీలక మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పగిళ్ల వెంకటయ్య, జి.మహేందర్, ఉలుపాల శ్రీనివాస్‌రెడ్డి, పోలే రామస్వామి, చేపూరి రామస్వామి, నూనె శ్రీనివాస్,వల్కి లక్ష్మయ్య,ఎలిజాల భాస్కర్,సంబరాజు వెంకట్రావ్, వావిళ్లకోలను శ్యామ్, కొప్పెర అంజయ్య,దున్న వెంకటయ్య, మహేశ్వరం వెంకట్,శ్రీనివాస్‌రెడ్డి,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:**



మండలంలోని విటి నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 2008-09 సంవత్సరం పదవ తరగతి చిదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళ వారం ఘనంగా జరిగింది.పూర్వ విద్యార్థులు దాదాపు 15 సంవత్సకాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను ,జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుని సంతోషంతో గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువు అభ్యసించి అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి శాలు వాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థిని విద్యా ర్థులు, ఉపాద్యాయులు అన్వర్, శివరామకృష్ణ,ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 76వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:**

ఏబివిపి చింతపల్లి శాఖ ఆధ్వర్యంలో 76వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబివిపి సభ్యుడు యలమల గోపిచంద్ హాజరై మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గత 75 ఏళ్లుగా ఎన్నో విద్యారంగ సమస్యల పోరాటం చేస్తుందని ,కళాశాలల్లో మౌలిక వసతులు, ఫీజ్ రియంబర్స్‌మెంట్,హాస్టల్ సమస్యలు తదితర వాటిపై విద్యార్థుల భవిష్యత్తుకోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని ,తెలంగాణ ఉధ్యమంలో పెద్దన్న పాత్ర పోషించి వినూత్న కార్యక్రమాలతో సమాజాన్ని ఉధ్యమం వైపు నడిపించిందని గుర్తు చేశారు.కరోనా సమయంలో సైతం ప్రాణాలను సైతం లెక్క చేయక సమాజసేవ వారియర్స్‌గా పనిచేసిందని అన్నారు. దేశ రాజధానిలో ప్రారంభమైన పరిషత్ నేడు దేశ నలుమూలలా విస్తరించిందన్నారు.రాబోయే రోజుల్లో కూడా ఏబివిపి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున్న వినూత్న కార్యక్రమాలు నిర్వహించనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నగర జాయింట్ సెక్రటరీ కటికల ఈశ్వర్, దేవరకొండ ఎంకెఆర్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు దామోజీ అమితేష్,శివ,సాయి,అఖిల్,కొండల్,తదితరులు పాల్గొన్నారు.



## బాలల బ్యాంకు ప్రారంభం

**మోత్కూర్,ప్రభాతవార్త:**



బాల్యం నుండే పొదుపు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవిత బాలల బ్యాంకును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్థిక క్రమశిక్షణ పాటించినప్పుడే భవిష్యత్తు సుఖంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థి బండారు రోహిత్‌కు మొదటి ఖాతాను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు, టి.అంజయ్య, ఈ.రాంప్రసాద్, ఏ.వెంకటాచారి, పిడి రాంరెడ్డి, బత్తిని రామకృష్ణ, జె.రవి, బ్యాంకు ఇంచార్జి టి.ఉప్పలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రి రాములు మృతి పట్ల దిగ్భ్రాంతి

**బీబీనగర్, జూలై 9 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షులు మర్రి మహేష్ తండ్రి మర్రి రాములు మృతి చెందాడు. ఆయన మృతి పట్ల బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు పొట్ట నవీన్, శ్రీధర్, బిజెవైఎం మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్, మండల ఉపాధ్యక్షులు కోతి ప్రదీప్‌గౌడ్, పంజాల వంశీగౌడ్ తదితరులున్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండగా చూడాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెట్‌కు తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉద్యోగులు సమయపాలన పాటించి బాధ్యతగా వ్యవహరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఇటీవలమిర్యాలగూడ మండలం అవంతీపురంలో గల వ్యవసాయ మార్కెట్‌ను అకస్మికంగా సందర్శించిన అయన అక్కడ ఉద్యోగుల పనితీరు,మార్కెట్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో మంగళవారం మార్కెట్ కమిటి కార్యదర్శి, ఉద్యోగులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మార్కెట్‌యార్డు నిర్వహణలో సమూలమైన మార్పులు జరగాలని, ఉద్యోగులు విధుల నిర్వహణపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని, మీ అందరి సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వ్యవసాయ మార్కెట్ నిర్వహణ అదాయ,



వ్యయాలతో పాటు అర్థిక వనరుల సమకూర్చి, మార్కెట్‌యార్డులో చేపట్టాల్సినమార్పులపై ఎమ్మెల్యే వివరించారు. అనంతరం మార్కెట్ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నతశ్రేణి శ్రీధర్, సహాయ కార్యదర్శి బొలిశెట్టి మధుబాబుగౌడ్,గ్రేడ్-2 కార్యదర్శి రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలంటూ

## అర్డీఓకు వినతి

*మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త*

అడవిదేవులపల్లి మండలంలోని బంగారికుంట ప్రాథమిక పాఠశాలకు తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంఅధ్వర్యంలో మంగళవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్,కుర్రా సైదానాయక్‌ల అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను కొన్ని కారణాలతో అప్పటి అధికారులు సస్పెండ్ చేశారని, వారి స్థానంలో వచ్చిన ఉపాధ్యాయులను ఇటీవల బదిలీలలో మరొక చోటికి పంపించడం జరిగిందన్నారు.దీంతో విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు లేక పాఠశాలకు తాళం వేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఏళ్లతరబడి ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రభుత్వ విద్య పేదలకు అందడం




లేదన్నారు. విద్యార్థుల చదువులకు భంగం కలగకుండా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. వారి వెంటవీరన్న, మణినాయక్, అనిల్, కిరణ్, వెంకటేశ్వర్లులున్నారు.

# అర్థాకలితో అలమటిస్తున్న కెజిబివి విద్యార్థినిలు

## ఎస్ఎఫ్ఐ

*త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:*

పేద మద్యతరగతి విద్యార్థినిలకు ప్రభుత్వం ఉచిత వసతి,భోజనం విద్యనదించేందుకు ఏర్పాటు చేసిన కస్తూరిబా గాంధీ విద్యాలయం సమస్యలకు నిలయంగా మారిందని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాద్యక్షులు కుర్ర సైదానాయక్,కోరే రమేష్‌లు ఆరోపించారు.మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న వసతులను,భోజనంను పరిశీలిం చారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆరా తీశారు.ప్రభుత్వం పేరుకు సన్నబియ్యం అందిస్తున్నప్పటికీ అవి పురుగులు పట్టి ఉన్నాయని,ఉడికి ఉడకని అన్నం,నీళ్ల చారుతో పలు అవస్థలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.విద్యార్థులకు అందిస్తున్నమెనూ సరుకులను టెండర్ల ద్వారా అందజేయడంతో వాటిలో నాణ్యత లేకపోవడం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సరుకుల పంపిణి ప్రైవేట్ టెండర్ విధానాన్ని రద్దు చేసి పెరుగుతున్న




ధరలకు అనుగుణంగా నాణ్యమైన బియ్యం అందించి,ప్రభుత్వమే నిర్ణీత మెనూ అమలు చేసేలా సరుకులు సరఫరా చేసి నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. వారి వెంట నాగార్జున సాగర్ ,మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు జగదీష్,జగన్, నాయకులు సిపాయి,వీరన్న, వెంకటేశ్వర్లు,కిరణ్,సంతోష్,తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 9 ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్ అన్నారు. హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ, లక్కవరం గ్రామాల్లో గత కొద్ది రోజులుగా విష జ్వరాలు ప్రబలుతుండటంతో మంగళవారం డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్ ఆయా గ్రామాల్లో జరుగుతున్న స్పెషల్ డ్రై డే కార్య క్రమాల అమలు తీరును మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యు, మలేరియా, చికెన్‌గున్య వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. ప్రజలు తమ ఇంటిచుట్టూ శుభ్రంగా ఉంచుతూ ఇంటి పరిసరాల్లో కూలర్లు, టైర్లు, పగిలిన కుండలు, నీటి తొట్లు లేకుండా చూసుకోవాలని, వాటి వలన దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి శుక్ర వారం డ్రై డేగా పాటించి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమతెరలను వాడకం, శరీరాన్ని పూర్తిగా కపే ్ప విధంగా దుస్తులు ధరిం చడం, జెట్ కాయిల్స్ వాడటం ద్వారా దోమలను అరికట్టవచ్చున్నారు. ఈ రెండు రోజులు గ్రామాల్లో స్పెషల్ క్యాంప్‌లు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డ్టాక్టర్ పుష్పలత, సిహెచ్‌వో పద్మ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, సూపర్‌వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, రమేష్, విజయశ్రీ, ఝాన్సీ, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# గురు పౌర్ణమి దీక్షలు ప్రారంభం

*మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త*



గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా మంగళవారం మిర్యాలగూడ రైల్వేకాలనీలో శ్రీసాయిదత్త అశ్రమంలో సామూహికమాలదారణ దీక్షలు ప్రారంభించారు. అనంతరం అలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ దీక్ష చేపట్టిన స్వాముల చేత 11 రోజులపాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శ్రీషిరిడిసాయిపల్లకి ఉత్స వాలు నిర్వహ ించన ున్నట్లుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలయ కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు,జానకిరాముడు తదితరులు పాల్గొన్నారు.

# 28 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టివేత

*మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో ఓ ఇంట్లో రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై మంగళవారం సమాచారం అందుకున్న టూటౌన్‌పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. టూటౌన్ సిఐ నాగార్జున, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బంగారుగడ్డకు చెందిన మాదినేని నాగార్జున, షేక్.అమన్‌కలిసి లబ్దిదారుల నుండి సేకరించిన 28 బస్తాల బియ్యాన్ని అమన్ ఇంట్లో డంప్ చేసినట్లు తెలిపారు. తనిఖీలు చేపట్టి 11.20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం పర్చుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 9 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బిజెపి క్యాంప్ కార్యాలయంలో పార్లమెంటరీ ప్రభారీ చాడా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను బడుగు, బలహీన, మహిళ సంక్షేమానికి ప్రవేశ పెట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి సూరా ్యపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ ్యరెడ్డి, చల్లా శ్రీలతారెడ్డి, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టును కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## స్వామినాదన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలి



గరిడేపల్లి,జూలై 9 ప్రభాతవార్త

సాగర్ ఆయకట్టును వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని మండల సిపిఐ కార్యదర్శి రైతుసంఘం జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల రైతుసంఘం ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు తహసిల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత రెండు సంవత్సరాలుగా సాగర్ ఆయకుట్టుకు సాగర్ నీరురాక, తీవ్ర వర్షాబావ పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ఇక్కడి పరిస్థితులను గుర్తించి సాగర్ ఆయకట్టును కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు ప్రతి ఎకరాకు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. డాక్టర్ స్వామినాధన్ కమిషన్ సూచించిన సిపారసులను ఆమోదించకుండా ,అమలు చేయకుండా, అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అబద్దపు ప్రచారం చేస్తుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14పంటలకు మద్దతు ధర నామమాత్రంగా పెంచిందని రైతులకు ఇప్పుడు ఉన్న పెట్టుబడులకు ఏ మాత్రం గిట్టుబాటు కాదని తెలిపారు. అబద్దపు ప్రచారాలు మానుకుని వరి ధాన్యం క్వింటా 3వేల రూపాయలుగా ప్రకటించాలన్నారు. సాగర్ ప్రాజెక్టు వరుసగా రెండో సంవత్సరం కూడా నిండలేదని, గత సంవత్సరం నీళ్ల లేక వేసిన పంటలు ఎండిపోయి పెట్టుబడులు కూడా రాక తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈఏడాది కూడా అదే పరిస్థితి నెలకొందని సాగర్ ఆయకట్టులో కనీస వర్షాలు పడటంలేదన్నారు. రైతులు బోర్లు మీద బోర్లు వేసి బావులు తీసి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే ఆయకట్టు పరిధిని కరువు ప్రాంతంగా ప్రకటించి ఎకరాకు 50వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని లేనిపక్షంలో రైతులు ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,రైతుసంఘం నాయకులు మెండే లింగయ్య, గొదుమల శ్రీనవాసచారి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీత్లా పండుగ



గరిడేపల్లి, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని కట్టకొమ్ముతండా, గారకుంటతండా గ్రామాల్లో మంగళవారం గిరిజనులు శీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. గిరిజన ఏరువాకగా ప్రసిద్ధి చెందిన శీత్లా(పశువులను దాటించే పండుగ) పండుగను తండా వాసులు ఉత్సవంతంగా జరుపుకున్నారు.స్థానిక పరేమశ్వరి బొడ్రాయి వద్ద జలాభిషేకం చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. శీత్ల అమ్మవారికి సంప్రదాయబద్ధమైన వంటకాలను చేసి నైవేద్యంగా అందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వానలు కురవాల ని,పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుతు పశువులకు, పోతురాజుకు పూజలు నిర్వహించారు. ఈపండుగ సందర్భంగా గిరిజనులు సంప్రదాయ బద్ధమైన నృత్యాలతో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కట్టకొమ్ముతండా గ్రామానికి చెందిన గ్రామపెద్దలు బాణోతు అంజయ్య,బాణోతు వెంకన్న,లునావత్ పాండు, వెంకన్న, జయరాం, రవి, రాజమ్మ, ఉష, పద్మ, భద్రమ్మ, లక్ష్మి ప్రధానోపాధ్యాయులు శివయ్య, గారకుంటతండ గ్రామానికి చెందిన పూజారి లక్ష్మానాయక్, శీతల భవాని, మీసాల సైదా, సాంపు, బాబు, రమేష్, సందీప్, సుధాకర్, వెంకటేష్, రాజు,బిక్షపతి, దశరథ్,జయరాం,జలంధర్, సుక్కోరామన్,లక్ష్మణ్,నాగరాజు తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

### మండల ప్రత్యేక అధికారి రాములు

పెన్‌పహాడ్,9జులై,ప్రభాతవార్త:



మొక్కలు నాటి వన సంపదను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి డిఎంసి ఎస్. రాములు అన్నారు.మంగళవారం ప్రభుత్వం చేపట్టిన మండల స్థాయి వనమహోత్సవం కార్యక్రమాన్ని మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామ వైకుంఠదామం రహదారి,ప్రధాన రహదారి వెంట అవెన్యూ ప్లాంటేషన్‌ను ప్రారంభించి మాటాడారు.మండలానికి లక్ష 17వేల మొక్కలు నాటేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని,ఇప్పటికీ వెయ్యి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.మండలానికి కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేసేందుకు అధికారులు ఎప్పటికప్పుడు సన్నద్ధం కావాలని తెలిపారు.అదేవిదంగా గ్రామాల్లోని వన నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు నీటిని అందించి మొక్కలు నాటడానికి సిద్ధం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 200 మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వరరావు, ఎంపివో నరేష్,ఏపివో రవి,టిఏ ఏకస్వామి,పంచాయతీ కార్యదర్శి అఖిల్,ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి,ఉపాధిహామీ కూలీలు ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా పండుగ

పెన్‌పహాడ్,9జులై,ప్రభాతవార్త:



బంజారాల రాధ్యదైవం సీత్లా పండుగను మండలంలోని వివిద తండాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే సీత్లా అమ్మవార్లకు గిరిజన మహిళలు ప్రత్యేకంగా అమ్మవార్లకు వారు ప్రత్యేకంగా వండిన పులగం,ఎండు మిరపకా యలు,గడ్డలు,జొన్నగుగ్గిళ్లను నైవేద్యంగా పెట్టి మొక్కులు చెల్లించుకున్నా రు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంట పొలాలు బాగా పండాలని తమ ఇంట సిరులు కురియాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు.మండలంలోని అన్ని గిరిజన తండాల్లో సీత్ల పండును నిర్వహించుకుని ఐక్యతను చాటుకున్నారు.

# వరిలో స్వల్పకాలిక రకాల సాగుపై అవగాహన



పెన్‌పహాడ్,9జులై,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి,మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్ ఆధ్వర్యంలో వరిలో స్వల్పకాలిక రకాల సాగుపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం తొలుత విత్తనాల ఎంపికపై అవగాహన కార్యక్రమం వ్యవసాయశాఖ ఆధ్వర్యలో పాటల ద్వారా వినిపించారు.వానాకాలంలో వరిలో స్వల్పకాలిక రకాల సాగుపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిద వీడియోలను ప్రదర్శించారు. వీటితోపాటు రైతులతో నేరుగా చర్చించారు.అవగాహన అనుభవం ఉన్న రైతులతోత మాట్లాడించారు.దీనిలో జగిత్యాల జిల్లాకు చెందిన డి.గంగారెడ్డి అనే రైతు తన అనుభవాన్ని తెలియజేశారు.అనంతరం స్వల్పకాలిక రకాల సాగుపై శాస్త్రవేత్త డాక్టర్ గోన్యానాయక్ మాట్లాడారు. వానాకాలం పంటలో కలుపునివారణపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.మాధవి అవగాహన కల్పించారు.రైతులతో మాట్లాడుతూ వారి సందేహాలను నివృత్తి చేశారు.వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ శాస్త్రవేత్తల అనుభవజ్ఞులైన రైతుల సలహాలు సూచనలతో రైతులు వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో చివ్వెంల వ్యవసాయ అధికారి ఆశకుమారి, ఆత్మకూర్ వ్యవసాయ అధికారి దివ్య,పెన్‌పహాడ్ రైతువేదిక క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి డి.సంధ్య,నాలుగుమండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.


## కూరగాయల సాగుపై అవగాహన

త్రిపురారం,9జులై,ప్రభాతవార్త:

రైతులు,మహిళలు అదనపు ఆదాయం పెంపొందించుకునేందుకు కూరగాయల సాగును ప్రోత్సహించాలని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యాలయ సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరవాఉ అన్నారు.మంగళవారం స్థానిక కెవికెలో షేడ్ నెట్ల కింద వివిద రకాల కూరగాయల నారు పెంపకంపై రైతులకు నైపుణ్యశిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉండి తక్కువ పంట కాలములో ఎక్కువ దిగుబడి,తెగుళ్లకు తట్టుకునే వంగడాలను ఎంచుకుని అధిక ఫలసాయాన్ని అందించే కూరగాయల సాగు చేయాలన్నారు.సేంద్రీయ పద్ధతిలో పెరటి సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలోశాస్త్రవేత్తలు డాక్టర్ కె.చంద్రశేఖర్,పల్లవి,రాములమ్మ,గడ్డిపల్లి కెవికె సమన్వయక్త నరేష్,రైతులు,తదితరులు ఉన్నారు.



# రూ.2 లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా సకాలంలో మాఫీ చేయాలి



తుర్కపల్లి ప్రభాతవార్త: రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా సకాలంలో మాఫీ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇస్తామన్న రుణమాఫీని బేషరతుగా మాఫీ చేయాలని అన్నారు. రైతులకు ఇస్తామన్న రైతు భరోసా కింద ఎకరాకు 15వేలు వ్యవసాయ రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ప్రధానమంత్రి పంటల బీమా యోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని, వరికి క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పకీరు రాజేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆకుల భాస్కర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేషన యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఎన్నికల్లో ఓట్లు రావడం పట్ల దాచేపల్లి రాజుకు సత్కారం



రాజాపేట ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంట్ సమీక్ష సమావేశంలో రాజాపేట మండలంలో పార్టీకి కాంగ్రెస్ పార్టీ కన్నా మెజార్టీ ఓట్లు ఎక్కువ రావడంతో పార్టీ రాజాపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజుని పలువురు సత్కరించి అభినందించారు. మంగళవారం వివరాలు తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశంలు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, ఓబీసీ జిల్లా నాయకులు లక్ష్మణ్, మమిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి, బూరు శేఖర్ రెడ్డి, మెందు భగవాన్ రెడ్డి, బూర్గు రాణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతినిధుల సమిష్టి కృషితో రాజాపేట మండలంలో అధిక ఓట్లు బీజేపీకి సాధించుకున్నట్లు దాచేపల్లి రాజు తెలిపారు. వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తహసిల్దార్‌కు వినతి

గుండాల ప్రభాతవార్త:



ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కాళీ శ్రీను ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జల కుమారికి వివిధ డిమాండ్‌లతో కూడుకున్న వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు రావుల మల్లేషన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇస్తానన్న రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా సకాలంలో రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పి.విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మధుకర్ రెడ్డి, ఆర్‌ఎస్‌సీ మోర్చా అధ్యక్షుడు చెడే నాగన్న, మండల కార్యదర్శి అంబదాస్, వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ నియామకం

భువనగిరి ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా మర్యాలకు చెందిన ఎనగండ్ల సుధాకర్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి నియామక పత్రాన్నీ అందజేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.. నా యొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు కోమ టిరెడ్డి బ్రదర్స్, ఆలేరు శాస నసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు.



## మున్సిపల్ సమావేశం నిర్వహించాలి

**-కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాలుగు నెలల నుండి మున్సిపల్ సమావేశం నిర్వహించకపోవడంతో అభివృద్ధి పనులు జరగడం లేదని, ఎన్నికల కోడ్ ముగిసి నెల రోజులు గడుస్తున్నందున మున్సిపల్‌లో ఉన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కౌన్సిల్ సమావేశ ఎజెండాలో అన్ని వార్డులకు సంబంధించి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రతి వార్డుకు పార్టీలకు అతీతంగా నిధులు కేటాయించి భువనగిరి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ ఖాజా అజీముద్దీన్, దిడ్డి కాడి భగత్, పంగరెక్క స్వామి, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, నాయకులు చేన్న మహేష్, కుశంగల రాజు, తుమ్మల పాండు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా, వినతిపత్రం**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని, వెంటనే అమాలు చేయాలని, అదేవిధంగా ప్రధానమంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పడమటి మాణిక్యం రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బల్దాస్ కాలభైరవ, పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం, తాడూరు రాజకుమార్, వై.వెంకటేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## యాద్రాద్రి భువనగిరి వార్త

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం లేకపోయినా ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజా సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజా అభిమానాన్ని చూరగోని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి పుణ్యక్షేత్రం నెలకన్న ఆలేరు నియోజకవర్గంలో 50వేల మెజారిటీ ఓట్లతో తిరుగులేని విజయాన్ని సాధించిన బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, బీసీ సామాజిక వర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అధిష్టానం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పెద్దలు మల్లు భట్టి విక్రమార్క, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆలోచన చేసి మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్న వ్యక్తి అని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు


ఆలేరు ప్రభాతవార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని, మంగళవారం ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టాప్ ఆవరణం నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ సాయిరాం మాట్లాడుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శీర్ష సాయి, ఉపాధ్యక్షుడు దీపక్, లవన్, వర్ధన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ఇటీవల మల్లాపురం గ్రామంలో గడసంతల నర్సింహులు తండ్రి పెద్దయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మల్లాపురం గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని తమ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ పార్టీ నాయకులు కంకల సిద్ధులు, వేముల మాధవ రెడ్డి, పల్లెపాటి బాలయ్య, మంగ సోమరాజు, కర్రె బీరుమల్లయ్య, గుజ్జుల చంద్రశేఖర్ రెడ్డి, గోపగాని ప్రసాద్, కంకల మధు, కర్రె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్దుల సంఖ్య 8, ఖాళీలు 92

**- ప్రతి నెల సిబ్బంది వేతనాలకు రూ.2 లక్షల 15 వేలు ప్రభుత్వ ఖర్చు**

**- విద్యార్థులు చేరాలి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్**

*మేళ్లచెరువు జూలై 9 ప్రభాతవార్త*




మండల కేంద్రమైన మేళ్లచెరువులో సుమారు 45 సంవత్సరాల నుంచి అద్దె ఇంటిలో కిరాయికి ఉన్న సాంఘిక ప్రభుత్వ షెడ్యూల్ కులాల హాస్టల్‌లో మంగళవారంనాటికి విదా ్యర్థుల సంఖ్య 8కి చేరింది. 100 మంది విద్యార్థులు ఉండాల్సిన హాస్టల్‌లో 8 మంది మాత్రమే చేరారు. ఇక ఎవరు చేరే పరిస్థితి కనపడట్లేదు. ఇంకా92 మంది విద్యార్థుల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ హాస్టల్‌లో ప్రతిరోజు ఉదయం మంచి అల్పాహారం (టిపిన్), సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనంతోపాటు ఉచిత నోటు పుస్తకాలు, ఉచిత ట్రంక్ పెట్టెలు, ప్రతి నెల చితంగా పేస్ట్ వగైరా ఖరు ్చలకు రూ.80లు విద్యార్థులకు ఇస్తుంటారు. ఇవిగాక 10వ తరగతి విద్యార్థులకు హాస్టల్‌లోనే ట్యూషన్ సౌకర్యం ఉంది. ఈ హాస్ట ల్‌లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గాక 4 గురు రెగ్యులర్ సిబ్బంది ఉన్నారు. ప్రతినెల హాస్టల్‌కు ఇంటి కిరాయి, వేతనములు, నెలకు రూ.2లక్షల 15 వేలు ఖర్చు వస్తుంది. ఇంత భారీ ఖరు ్చ ఉన్నప్పటికీ హాస్టల్ మొత్తం ఖాళీగా ఉంటుంది. చేరే విద్యార్థులు కనపడటం లేదు. మేళ్లచెరువు మండలంలో 42 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 6,500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కానీ హాస్టల్‌లో మాత్రం 8 మంది ఉన్నారు. వసతులతో పక్కా బిల్ ్డంగ్ నిర్మాణం చేయిస్తే హాస్టల్‌లో చేరతాం.... (వి ద్యార్థు లు)మండలకేంద్రమైన మేళ్లచెరువులో హస్టల్‌ను సుమారు 45 ఏళ్ల నుంచి ప్రభుత ్వం వారు కిరాయి ఇంటిలోనే నడిపిస్తున్నారు. ఒకటి వసతులు లేకపోవడం వల్లన, రెండవది పాములు, తేళ్లు వస్తున్నందున భయంతో హాస్టల్‌లో చేరలేక పోతున్నామని విద్యార్థులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు, మంత్రి, ప్రభుత్వంవారు జోక ్యం చేసుకొని యుద్ధప్రాతిపదికన మేళ్లచెరువులో అన్ని వసతులతో పక్కా బిల్ ్డంగ్ హాస్టల్ నిర్మాణం చేయించాలని విద్యార్థులంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. విద్యార్థులు చేరాలి....(హాస ్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్)

హాస్టల్‌ను కిరాయి ఇంట్లో ఉన్నప్పటికీ పాములు, తేళ్ల భయం ఏమీ లేదని విద్యార్థులంతా హాస్టల్ సౌకర్యాలను ఉపయోగించుకొని వెంటనే 92 మంది విద్యార్థులకు అవకాశం ఉన్నందున వెంటనే 92 మందిచేరాలని హాస ్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తన్నీరు భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిదులు, మాజీ ప్రజా ప్రతినిదులు, గ్రామపెద్దలు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జోక ్యం చేసుకొని హాస్టల్‌లో విద్యార్థులను చేరి ్పంచాలని కోరారు. 100 మంది ఉండాల్సిన హాస్టల్‌లో 8 మందే ఉంటే పూర్తి ్తగా హాస్టల్‌ను మూసివేసే పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.హాస్టల్‌ను మూసివేసే పరిస్థితి రాకుండా మండల పెద్దలు, అన్ని గ్రామాల పెద్దలు జోక ్యం చేసుకొని విద్యార్థులను చేర్పించాలని భాస్కర్ మరీ మరీ కోరారు.

## అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన డీలర్లను వెంటనే తొలగించాలని వినతి

*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*




రేషన్ బియ ్యం అక్రమ రవాణా చేస్తూ పట ్టుబడిన నేరేడుచర్ల మండలంలోని పలువురు రేషన్ డీలర్లపై చర ్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత కు వినతిపత్రం అందజేశారు.22 టన్నుల రేషన్ బియ ్యం తరలిస్తూ పట్టుబడిన డీలర్లలో మండలంలోని మేడారం, బక్కయ్యగూడెం, పెంచికల్‌దిన్న గ్రామాలకు చెందిన డీలర్ల పాత్ర ఉన ్నందునవారిని సస్పెండ్ కాకుండా పూర్తిగా డీలర్‌షిప్ నుండి వెంటనే తొలగించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మేడారం గ్రామానికి చెందిన గ్రామస్థులు ఉన్నారు.

## సీత్లా పండుగను వైభవంగా జరుపుకున్న గిరిజన కుటుంబాలు

*మేళ్లచెరువు జూలై 9 ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రగట్టుతండ, హేమ్లతండా, జగ్గుతండా, కప్పలకుంట తండా, గాంధీనగర్ తండా, యతిరాజపురంతండాలలో మంగళవారం సీత్లా భవానిదేవి పండుగను గిరిజన కుటుంబాలంతా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అంటువ్యాధులబారిన పడకుండా అందరికీ ఆరోగ్యం ప్రసాదించాలని, తమ కుటుంబాలను చల్లగా చూడాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పాడి పశువులు క్షేమంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. సప్తమాతృకలైన మేరామ, తుల్జా, మంత్రాల్,కంకాళి, హింగ్లా, ద్వాళాగ్వర్, సీతమ్మ భవానిలను పూజించారు. సంస్కృతి సా ంప్రదాయం ప్రకారం జొన్నలు, పప్పుధాన్యాలతో కూడిన గుగ్గిళ్లను, పాయసంను,పెళ్లి కానీ యువతుల(బాలికల) చేత సప్త దేవతలకు నైవేద్యం సమర్పించారు. గిరిజనులంతా భక్తి శ్రద్ధలతో సీత్లా పండుగను అత్యంత వైభవంగా జరుపుకొని అన్నప్రసాద వితరణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో మండలంలోని అన్ని తండాలకు చెందిన వేలాది గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు జూలై 9 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పూలమాలలతో అలంకరణ, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాచయి. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్‌తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు కార్మిక హక్కుల కోసం జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 9 ప్రభాతవార్త*



కే ంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు కార్మికుల కోరె ్కల దినోత్సవాన్ని పాటిస్తూ నిర్వహించే ధర్నాలో కార్మి కులంతా పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ కార్పోరేట్ శక్తులకు అండగా ఉంటుందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణను ఆపాలని, నేషనల్ మానిటైజేషన్ పైపులైన్‌ను రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ నేడు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సీతయ్య, ములకలపల్లి సత్యం, దేశబోయిన లక్ష్మి, నర్సయ్య, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలో ఈనెల 10న బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్ ్సకో ఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలోతెలిపారు. జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా నేరేడుచర్లటౌన్ 1 ఫీడర్ పరిధిలోని రాఘవేంద్ర మిల్ పక్కన ఉన్న ట్రాన్ ్సఫార్మర్ల మార్పు పనులు జరుగుతున్నందున ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం 3గం.ల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఈనెల 12న వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామపంచాయితీలో ఈనెల 12న వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ అథారిటీ చైర్మన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ కార్యాచరణ ప్రణాళికలో జారీ చేయబడిన సర్క్యులర్ ప్రకారం వ్యవసాయ చట్టాలు, రై తు సంక్షేమ పథకాలు, ప్రయోజనాల పరిశీలనపై చట్టపరమైన అవగాహన కోసం ఈనెల 12న ఉదయం 9.30గం.లకు ప్రచారం నిర్వహిస్తామని, ఈ సదస్సుకుసీనియర్ సివిల్ జడి ్జ, జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మండల లీగల్ సర్వీసెస్ కమిటి హుజూర్‌నగర్ న్యాయవాది, సభ్యులు, తహసిల్దార్,హుజూర్‌నగర్ సిఐ, నేరేడుచర్ల ఎస్ఐలు హాజరవుతారని మండల లీగల్ అథారిటి చైర్మన్ తెలిపారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం

*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*



నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎన్నో సంవత్సరాలుగా విద్యాబోధన చేసి ప్రమోషన్లలో భాగంగా బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను మంగళవారం తోటిఉపాద్యాయులు, పాఠశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. అదేవిధంగా నూతనంగా పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, సైదులు,రషీద్‌ఖాన్, వెంకటేశ్వరరావు, నరసింహారావు, మాదవి, అన్నపూర్ణ, శ్రీనివాస్‌రెడ్డి, నగేష్, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*



జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని మంగళవారం నేరేడుచర్ల పట్ట ణంలో స్పందన జూనియర్ కళా శాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నల్ల గొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులంతా దేశ ధర్మ రక్షణకై పని చేయాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సక్రమంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. విద్యార్థినీ విద్యారు ్ధలు పాల్గొన్నారు.




# తిరుమలగిరి సంత వేలం వాయిదా

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే సంత వేలం మంగళవారం మైదా పడింది. కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి బహిరంగ సంత వేలం తై బజార్, మేకల గొర్రెల సంత బహిరంగ వేలంపాట మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన నిర్వహించారు. మేకల సంత కాంట్రాక్టర్ నిమ్మల కృష్ణ రూ.2,10,000 వేలంపాట పాడారు. తై బజార్ కాంట్రాక్టర్ గిలకత్తుల రమేష్ రూ.3,10,000 వేలంపాట పాడారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రానందున సంత వేలంను వాయిదా వేశారు. ఈ వేలం పాటలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గ రెడ్డి, మాట్లాడుతూ.. వాయిదా పడిన సంత వేల పాట తిరిగి 19వ తేదీన శుక్రవారం ఉదయం



11 గంటలకు వేలం పాట నిర్వహిస్తామని, కొత్తగా వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 18 గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు డీడీలు మున్సిపాలిటీ ఆఫీసులో సమర్పించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

ఉద్యోగప్రస్థానంలో బదిలీలు సహజమని, నిబద్ధతతో పనిచేసిన గొప్ప గురువులను విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోలేరని తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ మాశెట్టి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం తాడిపురంలో పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం వేడుకలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బదిలీపై వెళ్ళినా మంచి బోధన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఎప్పుడు గుర్తుంచుకుంటారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటేశ్వర్లు, ఎస్.స్వర్ణలత, ఆసిఫ్ అలీ, ఆర్.ఝాన్సీ రాణి, యాదగిరి, మున్వర్, టి.ప్రభాకర్, కె.సీత, లింగయ్య, కె.సంతోష్, ఎన్.బాలకిషన్, ఎన్.వెంకన్న, పి.వెంకటేశ్వర్లు, కె.సత్తయ్య, రాజీవ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల పండుగ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



బంజారాల అరధ్య దైవం శీతాల పండుగను తిరుమలగిరి మున్సిపాలిటీలోని ఈదలు పర్రె తండాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన మహిళలు సంప్రదాయ వేషధారణ దుస్తులతో నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భూక్యా పరదేశ్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మంది గిరిజన ప్రజలు జరుప్పుకొనే గొప్ప పండుగా శీల పండుగ అన్నారు. పండుగా రోజన సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక అధ్యక్షులు జహీందర్ నాయక్, గణేష్ నాయక్, భోజ్య నాయక్, మాత్రు నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు సన్మాన


**తిరుమలగిరి ప్రభాతవార్త:**



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన వేల్పుల లలిత సూపర్ వైజర్ గాపదోన్నతి పొందిన సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం మాట్లాడుతూ.. ప్రజలకు మంచి సేవలు చేసినప్పుడు మంచి గుర్తింపు పొందవచ్చునని తెలిపారు. సర్వీస్‌లో పదోన్నతి పొందడం గొప్ప గుర్తింపునిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, డాక్టర్ పద్మావతి, సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల పండుగ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



బంజారాల అరధ్య దైవం శీతాల పండుగను తిరుమలగిరి మున్సిపాలిటీలోని ఈదలు పర్రె తండాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన మహిళలు సంప్రదాయ వేషధారణ దుస్తులతో నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భూక్యా పరదేశ్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మంది గిరిజన ప్రజలు జరుప్పుకొనే గొప్ప పండుగా శీల పండుగ అన్నారు. పండుగా రోజన సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక అధ్యక్షులు జహీందర్ నాయక్, గణేష్ నాయక్, భోజ్య నాయక్, మాత్రు నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేత

**మోత్కూర్,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు నల్ల మాసి రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు చేకూరి మల్లేష్, ఆరే శ్రీను, కందుకూరు ప్రకాష్, పట్టణ నాయకులు మరాటి అంజయ్య, ముత్తినేని తిరుమలేష్, ఎడ్ల రాము, మామిడాల యాకేష్, అన్నెపు సత్యనారాయణ, యాదిరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజమాత ఫౌండేషన్ ఔదార్యం

**మోత్కూర్,ప్రభాతవార్త:**

బొడ్డుగూడెం నుండి స్కూల్‌కి రావడానికి బస్ సౌకర్యం ఉన్న స్టప్స్ లేనందు వల్ల, డైలీ 4 నుండి 5 కిలోమీటర్లు నడవడం ఇబ్బందిగా ఉండడంతో వాళ్ళు రాజమాత ఫౌండేషన్‌ని సైకిల్ ఇవ్వాలని కోరగా మంగళవారం శ్రీ రాజమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో



దాతల సహకారంతో 3 సైకిల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజమత ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్ రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెచ్ఎం మిరియాల దామోదర్, ప్రైమరీ హెచ్ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడిగా కన్నెబోయిన నాగరాజు

**నాగారం 09 ప్రభాతవార్త**



నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసి మండల అధ్యక్షునిగా కన్నెబోయిన నాగరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు అలకుంట్ల బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా నియావకపత్రం అందజేశారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామెల్, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, జిల్లా నాయకులు జాజుల వీరయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యలమకంటి సోమయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, షేక్ వలి, మంగదుడ్ల దశరథ, భయం వెంకన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఐఎన్‌టియుసి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా చందమామ పీర్ల ఊరేగింపు

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 9 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని పీర్ల పండుగలో ప్రారంభంలో భాగంగా మొదటిరోజు చందమామ పీర్లను గౌడ కులస్థులు ఎత్తుకొని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే మొహర్రం పండుగలో భాగంగా మంగళవారం దట్టి లు సమర్పించడం జరిగిందన్నారు. కుల మతాలకతీతంగా జరిగే పీర్ల (మొహర్రం) పండుగను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు పీర్ల ముజావర్లు చక్కని ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు షేక్ సైదా, నాగుల్‌మీరా, మోయిన్‌లతోపాటు గౌడ సంఘ పెద్దలు బెల్లంకొండ చిరంజీవి, బెల్లంకొండ అమర్, బాలెబోయిన సత్యనారాయణ, రమేష్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, పాండు, పరుశురాములు, సోమయ్య, భిక్షం, సాయన్న, లింగయ్య, ప్రసాద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అమలు చేయని పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**శాలిగౌరారం ప్రభాతవార్త:**

సమస్యలపై రక్షణ కొరకు పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల చట్ట ప్రకారంగా వ్యవహరించని అధికారులపైన కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంపల్ల పురుషోత్తం రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా న్యాయం కోసం పోలీస్ స్టేషన్ గడప తొక్కే ప్రజల పట్ల అసభంగా, బెదిరింపు ధోరణిలో, దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న కొందరు పోలీసలు వాళ్ల వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందన్నారు. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే డబ్బులనే జీతాలుగా తీసుకుంటున్న పోలీసులు, అధికారులు ప్రజలకు సేవకులుగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# మద్యం మత్తులో యువత చిత్తు

## -పల్లెల్లో పెరుగుతున్న ఓపెన్ సిట్టింగ్ సంస్కృతి

*పరకాల- ప్రభాతవార్త:*

ఒకప్పుడు అనైతిక అనుకున్నది ఇప్పుడు నాగరికతకు చిహ్నామై పోయింది. చాటుమాటుగా తాగే వ్యవహారం కాస్త బహిరంగ వేడుక అయింది. ఆరుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత జీవన శైలిలోనూ చాలా మార్పు వచ్చింది. యువత మద్యానికి బానిస కావడంతో సమాజమంతా బెంబేలెత్తుతుంది. ఇదే విషయమై సామాజిక కార్యకర్తలు పదే పదే అప్రమత్తం చేస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు. మద్యం వాడకం ఇవాళ తీవ్ర సమస్యగా మారింది. ప్రధానంగా యువతలో మద్యం వాడకం పెరిగిపోతుండడంతో ఆందోళన కలిగిస్తుంది. విచ్చలవిడిగా ప్యాకెట్ మనీ రూపంలో అందుబాటులో ఉన్న డబ్బు కుటుంబ పర్యవేక్షణ, ఆలనపాలన లేకపోవడంతోనే మద్యానికి బానిస కావడానికి కారణం అని తెలుస్తోంది. రహదారుల వెంట కొద్దిగా ఖాళీ జాగా కనిపిస్తే చాలు నలుగురు ఐదుగురు యువకులు కలిసి మద్యం సేవించడం, బిర్యానీలు మాంసం ప్యాకెట్ తెమ్చుకొని వాటిని ఆరగిస్తూ గుంపులు గుంపులుగా కనిపిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇలాంటి ధోరణి పెరిగిపోతుండటం వల్ల యువత పెడదారి పట్టి అసాంఘీక కార్యకలాపాలకు అనర్థాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని పలు వురు హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులు అప్పటి వరకు దాడులు నిర్వ హించి తూతూమంత్రంగా వదిలేయటంతో ఈ విష సంస్కృతి పెరిగి పోతుంది. ప్రస్తుతం ఆరుబయట మద్యం తాగడం ఫ్యాషన్‌గా మారి పోయింది. ముఖ్యంగా పల్లెల్లో ఈ రకమైన సంస్కృతి విపరీతంగా పెరిగి పోయింది. పరకాల పట్టణం, గ్రామాల్లో బెల్టు షాపులలో మద్యం కొనుగోలు చేసి ఊరి బయట పొలాల్లో లేక రహదారుల వెంట ప్రశాంతమైన ప్రదే శాలను అడ్డాలుగా మార్చుకొని యథేచ్ఛగా మద్యం తాగడం పరిపాటిగా మారింది. ఇలా మద్యం తాగిన వారు ఖాళీ సీసాలను పగలగొట్టి కలా లువలు, పంట పొలాల్లో వేస్తుండడంతో చాలా మంది గాయాల పాలవుతున్నారు. చెట్ల క్రింద ప్రశాంతమైన ప్రదేశాలను మందుబాబులు మందు సీసాలతో, ప్లాస్టిక్ కవర్లతో నింపుతూ ప్రశాంతమైన ప్రదేశాలను కలుషితం చేస్తూ ప్రశాంతమైన ప్రదేశాలు లేకుండా చూస్తున్నారు. మందుబాబులు విచ్చలవిడిగా బెల్టుషాపులతోటే యువత మద్యానికి బానిస పట్టణంలో ఉండవలసిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీకొకటి వెలుస్తున్నాయి. మద్యం విక్రయాలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులతో మద్యం ఏరులై పారుతుంది. దీంతో వారి వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు బీర్లుగా కొనసాగుతుంది. గ్రామాలలో గల్లీకి ఒకటి, రెండు షాపులు నిర్వాహణ కొనసాగుతోంది. అంటే ఎక్సైజ్ అధికారుల పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దినితో సమాజంలో ఇప్పుడిప్పుడు అడుగులు వేస్తూ విలాస వంతమైన జీవితం సాధించాలని చూస్తున్న యువకులు ఒకరిని చూసి మరొకరు మద్యం మత్తుకు బానిస అవుతూ పాశ్చాత్య సంస్కృతిని ఎక్కువగా ఫాలో అవుతూ మద్యం తాగుతున్నారు. ఇది ఓ వయసుకు వచ్చిన యువ కులే కాదు. నిండా పద్నాలుగేళ్ళు నిండని వారు సైతం మందు తాగడం ఓ మజాగా ఫీలవుతున్నారు. అంటే యువత ఆలోచనలు ఏ విధంగా పెడదోవ పడుతున్నయో అర్థం చేసుకోవచ్చు.

**-డ్రంక్ అండ్ డ్రైవ్ ఎక్కడ....**

మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. అదే ఉద్దేశంతో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ మధ్యకాలంలో ఎక్కడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులను నమోదు చేయడం లేదు.

**-పోలీసులు దృష్టి సారించాలి....**

మద్యం ప్రియులు ఎక్కడ పడితే అక్కడ ఖాళీ ప్రదేశాలలో రోడ్ల వెంబడి మద్యం సేవిస్తూ ప్లాస్టిక్ కవర్లను, సీసలను పగలగొట్టి పడేస్తున్నారు. ఖాళీ స్థలాలలో ఎక్కడ చూసిన మద్యం సీసాలు కనిపిస్తున్నాయి. 14 సంవత్సరాలు నిండని వారు సైతం మద్యానికి అలవాటు పడుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. పోలీసు యంత్రాంగం దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి యువకులకు అవగహన కల్పించాలి.

# రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న రైతులు

*చెన్నారావుపేట, జూలై 9, ప్రభాతవార్త*



వర్షాకాలం ప్రారంభం అయినప్పటికి ఇప్పటివరకు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా(రైతు బంధు) అందక ఎదురు చూస్తు న్నారని అమీనా బాద్ గ్రామ రైతుబంధు కన్వీనర్ అమ్ము రాజేష్ అన్నారు. మంగళవారం చెన్నా రావుపేట మండల కేంద్రంలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పక్షాన ఆనాడు కేసీఆర్ అండగా నిలబ డ్డాడన్నారు. పంటల సీజన్ ప్రారంభం కాక ముందే పెట్టుబడుల సాయం కింద రైతుల అకౌంట్‌లలో రైతుబంధు డబ్బులు జమ చేసేవాడన్నారు. నాడు కేసీఆర్ ఎకరానికి రూ.10వేలు ఇస్తే రైతులకు భిక్షం వేస్తున్నావ్ కాంగ్రెస్ ప్రభు త్వంలో ఎకరానికి రూ.15వేలు ఇస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాటలు చెప్పాడే తప్పా చేతల్లో అమలు చేసి చూపించలేదన్నారు. దీన్ని బట్టి చూస్తే కాంగ్రెస్‌కు రైతుల మీద ఎంత ప్రేమ ఉందో స్పష్టంగా అర్థమవు తుందన్నారు. ఇప్పటికైనా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరో సాను అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రారంభమైన శీతల పండుగ వేడుకలు

*నర్సంపేట, జూలై 9, ప్రభాతవార్త*



గిరిజనుల ఆరాధ్య దైవాన్ని కొలిచేందుకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శీతల పండుగ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోజ్యానాయక్‌తండాలో సంబరాలు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ఎడ్లపై కోళ్లను దాటిస్తూ మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బావ్‌సింగ్ పూజారిగా సేవలందించారు. అజ్మీర నారాయణతో పాటు, వీరన్న, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు బట్టు మదన్ పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని వల్లభ్‌నగర్ ఏరియాలో నిర్వహించిన కార్యక్రమంలో కులపెద్ద ఆంగోతు వెంకన్న, వీరన్న శివరాం, గంగులు, బాలు, శివకుమార్ పాల్గొన్నారు.

# పని చేయడం చేతకాకపోతే ఇంటికి వెళ్లొచ్చు

## -ఈజీఎస్ సిబ్బందిపై డిఆర్ డిప పిడి ఆగ్రహం

*చెన్నారావుపేట, జూలై 9, ప్రభాతవార్త*



ఉపాధి పనులు చేయించడం చేతకాకపోతే ఇంటికి వెళ్లొచ్చని డిఆర్‌డిఏ పిడి కౌసల్య దేవి అన్నారు.జాతీయ ఉపాధి హామీ 15వ విడత సోషల్ ఆడిట్ మండల సభ ఇన్చార్జ్ ఎంపీడీవో దయాకర్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా జరిగినటువంటి సోషల్ ఆడిటు గ్రామసభల నివేదికలను మండల సామాజికతనికి సభలో చెప్పసాగారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి తనిఖీలు వెల్లడైన ప్రతి అంశంపై క్షుణ్ణంగా పరిశీలించి వారిని ప్రశ్నించారు.పలు గ్రామాల్లో ఉపాధి పనులు బోర్డులు లేవన్నారు.పనులకు సంబంధించిన రిజిస్టర్లు సరిగా లేవని వెల్ల డించారు. పనులు ఒకరు చేస్తే మాస్టర్లో సంతకాలు మరొకరివి ఉన్నాయన్నారు. కొన్ని గ్రామాల్లో పనులు చేసిన డబ్బులు అందలేద న్నారు. కాగా 16 సిద్దార్థ కోణాపురం ప్రజల గ్రామాల్లో పిడి ఉపాధి హామీ సిబ్బందిపై మండిపడ్డారు.మాస్టర్‌లో సంతకాలు తేడా ఉన్నాయని చేసిన పని ఒకచోటైతే మరొకటి రికార్డు చేశారని చేసినవారికి డబ్బులు ఎందుకు రావడం లేదని అన్నారు.ఇంకుడు గుంతలు తీసిన ఇప్పటివరకు బిల్లులు ఎందుకు చెల్లించాలి అని ప్రశ్నించారు.ఇలా ఉపాధి హామీ లక్ష్యాన్ని నెరవేర్చక నిర్లక్ష్యం చేయడం తగద న్నారు. ఇప్పటికైనా సిబ్బంది పద్ధతి మార్చుకొని సక్రమంగా పని చేయా లన్నారు.లేని పక్షంలో బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిటు టీం సభ్యులు సాయి జ్ఞానేందర్, ఎస్ఆర్పి కొమురయ్య, క్వాలిటీ కంట్రోల్ భాస్కర్, ఎంపిఏ అరుణ, ఈసీ కిషోర్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## -అభివృద్ధి పనులకు 20కోట్లు మంజూరి

## -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

*మహబూబాబాద్,జూలై9,ప్రభాతవార్త*

మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మహబూబాబాద్ అసెంబ్లీ నియోజవకర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 1964లో అప్పటి ఎమ్మెల్యే తీగెల కృష్ణారెడ్డి నాటి మానుకోట జనాభా 5500కు సరిపడా మంచి నీటికి సంబంధించి పైపులైన్ వేశారని అప్పటి నుండి ఇప్పటి వరకు ఎవరు పట్టించుకోలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో కమీషన్లు దన్నుకోవడమే లక్ష్యంగా వారు పనిచేశారని ఎద్దేవా చేశారు. పట్టణంలో అక్కడక్కడ పైపులైన్‌లు వేసి వాటికి మంచినీటి కనెక్షన్‌లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మున్సి పాలిటి పరిధిలోని నీటి సమస్యను ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 20కోట్లు మంజూరి చేయించడం జరి గిందని సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో మున్సిపాలిటీలోని ప్రతి కాలనీకి మంచినీటిని అందించే విధంగా డిపిఆర్‌ను తయారు చేయించి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. జిల్లాకేంద్రంలో 20ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పా టుకు స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరామని సంవత్సరం లోపు 5నుండి డ ఇగ్రీ వరకు విద్యార్థులంతా ఒకే చోట చదువుకునే విధంగా ఎడ్యుకేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులంతా పండుగ చేసుకునే విధంగా ఆగస్టు 12తారిఖు లోపు రూ.2లక్షల రుణమాఫి ఏకకాలంలో చేస్తామన్నారు. భద్రాచలం జాతీయ రహదారి నిర్మాణంతో మహబూబాబాద్ మున్సి పాలిటి పరిధిలోని శనిగపురం, మల్యాల రోడ్డు నుండి అనంతారం వరకు అవుతుందని అవతలి వైపు ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ప్రతి గ్రామంలో కమిటీలు వేసి కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని దసరా నుండి వీటి నిర్మాణం ప్రారంభ మవుతుందన్నారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ఆయామండలాల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, చిట్టే వెంకన్న, గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి మహేందర్, పిసిసి మాజీ సభ్యులు దస్రునాయక్, 14వ వార్డు కౌన్సిలర్ పోతరాజు రాజు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎద్ల రమేష్ పాల్గొన్నారు.



# టీఎంయూ నుండి ఐఎన్‌టియుసిలో చేరిక

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

హన్మకొండ విశాల భవన్‌లో మంగళవారం వరంగల్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో ఆర్టీసీ వరంగల్ రీజియన్ 9డిపోల నుండి సుమారు 100 మంది ఐఎన్‌టియుసి సెక్రెటరి జనరల్ హన్మంతు ముదిరాజ్, రీజియన్ నాయకులు ఈఎస్ బాబు, జనరల్ సెక్రెటరీ రాజిరెడ్డి, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ అధ్వర్యంలో నాయకులు ఐఎన్‌టియుసి కాంగ్రెస్ అనుబంధ సంఘం ఎస్‌డబ్ల్యూయు యూనియన్‌లో చేరారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఎంసి నాయకులు 10 సంవత్స రాల నుండి కార్మికుల వద్ద నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసుకొని ఈ డబ్బుతో రియల్ ఎస్టేట్ దందాలు చేసుకున్నారు.ఏనాడు కార్మికుల సమస్యలను పట్టించుకోలేదన్నారు.టిఎంయు నాయకులు చర్యలకు విసుగు చెంది ఆ యూనియన్ నుండి స్వచ్ఛందంగా ఐఎన్ టియుసిలో చేరడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో మరణించిన ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు.నిరుద్యోగులకు ఆర్టీసీలో గత 12 సంవత్సరాల నుండి పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేయు టకు 3056 ఉద్యోగాలకు అనుమతిని ఇచ్చి ఆర్టీసీ కార్మికుల ఆర్థికపరమైన సమస్యలను దశల వారీగా పరిష్కరించుకుంటూ గత ప్రభుత్వం కార్మికులకు ఆర్థిక నష్టాన్ని పూడ్చడం కోసం కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో చేరిన వారిలో ముఖ్య నాయకులు బి.తిరుపతి, కే.శ్రీనివాస్, టిఎస్.కుమార్, బి.అనిల్ కుమార్, పిడి రెడ్డి, ఎస్ఆర్ కుమార్, ఎస్‌కే స్వామితో పాటు పలువురు యూనియన్‌లో చేరారు.



# ఆరు నెలల్లో అరవై కోట్లకు కుచ్చుటోపి

**మరో మోసానికి తెర లేపిన మనీష్‌రెడ్డి**

**నిగ్గు తేల్చేందుకు కూపీ లాగుతున్న పోలీసులు**

**ఓపిక ఉంటే వెయిట్ చేయండి..లేదా నన్ను చంపేయండి**

**కొత్త డ్రామాకు తెరలేపిన ఘరానా మోసగాడు**

**ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం**

**డిఎస్పీ గిరిబాబు**





**చింతపల్లి, 9జులై, ప్రభాతవార్త:**
రోజుకో వేషం పూటకో మాట చెబుతూ అమాయ ప్రజలకు ఆశచూపి కోట్లు కొల్లగొట్టి మోసం చేసిన ఘరానా మోసగాడు ఇప్పుడు మరోమోసానికి తెర లేపాడు. చింతపల్లి మండలం మాల్ గొడకొండ్ల గ్రామానికి చెందిన మనీష్‌రెడ్డి డబుల్ ధమాకా స్కీంలతో ఏకంగా రూ.60 కోట్లు కొల్లగొట్టి ఘరానా మోసానికి పాల్పడిన విషయం విదితమే..వార్త శీర్షికలో ప్రచురితమైన "వందకు వంద వెయ్యికి వెయ్యి లక్షకు లక్ష డబల్ దమాకా " అనే కథనానికి డబల్ దమాకా బాధితుల సంఖ్య మంగళవారంనాటికి మరింత పెరిగింది. పోలీస్ స్టేషన్ వద్ద బాధితులు మనీష్ రెడ్డిని నిలదీయడంతో మరో మోసానికి తెరలేపాడు. నా దగ్గర 30వేలు ఉన్నాయి ,6 నెలల్లో 60 కోట్లు చేసి మీ డబ్బులను పువ్వుల్లో పెట్టి ఇస్తా, ఓపిక ఉంటే వెయిట్ చేయండి..లేదా నన్ను చంపేయండి కానీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవద్దంటూ నమ్మించే ప్రయత్నం చేయడం విశేషం. దేవరకొండ డిఎస్పీ గిరిబాబు చింతపలిలన పోలీస్ స్టేషన్‌కు వచ్చి మనీష్ రెడ్డిని విచారించగా, స్టాక్ మార్కెట్‌లో ,ఐపిఎల్ బెట్టింగ్‌లో మొత్తం అమౌంట్ పోయిదని తెలిపినట్లు సమాచారం. బాధితులు తగు సాక్ష్యాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఒకరు ఫిర్యాదు చేయగా, మేమూ మోసపోయామంటే ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కుల జీరాక్స్‌లు, తగిన సాక్షాధారాలను సుమారు 50మంది బాధితులు పోలీసులకు అందజేశారు. మనీష్ రెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు డిఎస్పీ తెలిపారు. నిందితుడు మనీష్‌రెడ్డి చెప్పే వివరాల్లో వాస్తవం ఉందో లేదో కూపీ లాగే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారు. దీని వెనకాల మరెవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. స్వల్పకాలంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ మొత్తం ఇస్తామని చెప్పేవారితో జాగ్రత్తగా ఉండాలని ఇలా ఎవరైనా మోసం చేసే ప్రయత్నం చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని డిఎస్పీ గిరిబాబు తెలిపారు. వారి వెంట నాంపల్లి సిఐ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## సంక్షేమ అభివృద్ధి పనులను పకడ్బందీగా అమలు చేయాలి

**-ప్రభుత్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**భువనగిరి ప్రభాతవార్త:**
మంగళవారం జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, ఉద్యోగుల బదిలీల తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గత జూన్ మాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో వనమహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే ఉద్యోగుల బదిలీలు నిబంధనలను పాటిస్తూ ఈనెల 20లోగా ముగించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, అదనపు కలెక్టర్లు పి.బెన్ షాలోమ్, కే.గంగాధర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజా రాణి, జిల్లా పరిషత సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎంఎ కృష్ణన్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పనులు పారదర్శకంగా ఉండాలి

**-పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందించాలి**

**-కేసారం రెండు పడకల గదుల ఇండ్ల పరిశీలన**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**ప్రభాతవార్త సూర్యాపేట:**



కేసారం పేస్ 2 పడకల గదుల ఇండ్లలో సీసీ రోడ్లు, సంపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కేసారం మొదటి, రెండో ఫేస్ రెండు పడకల గదుల ఇండ్లను, ప్రైమరీ పాఠశాల అలాగే సూర్యాపేటలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జెడ్పి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేసారం ఫేస్ 1 రెండు పడకల గదుల ఇండ్లతో పాటు ఫేస్ 2లోని సంప్, సిసి రోడ్ల పనులను పరిశీలించి, పనులు నాణ్యతో ఉండాలని పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున పిల్లలకు మెరుగైన విద్యా బోధన అంది ంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు మైనర్ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని సూచించారు.

# తీగలాగితే డొంక కదిలే...

**-ఆంధ్ర, తెలంగాణ పోలీసుల జాయింట్ ఆపరేషన్**

**-65 టన్నుల పిడిఎస్ బియ్యం లభ్యం**

**-తెలంగాణ రాష్ట్రానివి 321/2, ఆంధ్ర ప్రాంతానివి 321/2 టన్నుల బియ్యం**



**కోదాడ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రేషన్ బియ్యం ఆంధ్రకు తరలిపోతుంది. ప్రభుత్వం రేషన్ బియ్యంపై అక్రమార్కులపై ఎంత కఠినంగా వ్యవహరించినా, రేషన్ బియ్యం దందా మాత్రం ఆగడం లేదు. రేషన్ బియ్యం దందా నడిపే వారికి అధికారుల నుండి ప్రజాప్రతినిధుల నుండి అండదండలు ఉండడంతోనే వారి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది. మూడు రోజుల క్రితం ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బండిపై రేషన్ బియ్యం రెండు బస్తాలు వేసుకొని వెళ్తుండగా కోదాడ మండలం కాపుగల్లు గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. విచారిస్తే అతను జగ్గయ్యపేట మండలం అన్నారం గ్రామానికి చెందిన వ్యక్తిగా తేలింది. రెండు బస్తాల రేషన్ బియ్యం 90 కేజీలుగా పోలీసులు గుర్తించారు. వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు తమదైన శైలిలో సదరు వ్యక్తిని విచారిస్తే అసలు విషయం తెలిపాడు.. తాను కొన్న బియ్యం జగ్గయ్యపేట మండలం వ్యక్తికి అమ్ముతున్నానని చెప్పాడు. పోలీసులు ఆ వ్యక్తిని తీసుకొని వచ్చి విచారించగా తాను ఎన్టీఆర్ జిల్లా వత్సావాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నర్సింహారావు అనే వ్యక్తి బియ్యం వ్యాపారం చేస్తాడని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఆంధ్ర, తెలంగాణ ఇరు రాష్ట్రాల పోలీసులు వెళ్లి తనిఖీలు చేయగా.. 1284 బస్తాలు సుమారు 65 టన్నుల రేషన్ బియ్యం దొరికింది. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 31 1/2 టన్నుల బియ్యం పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడు నరసింహారావు పరారీలో ఉన్నట్లు సమాచారం.

## మహిళలకు అండగా జిల్లా పోలీస్

**-మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు**

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**


**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 9:**




నల్గొండ మహిళా పోలీస్ స్టేషన్, షీ టీం పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్‌లను పరిశీలించి, షి టీమ్ బృందాల పనితీరు, పోలీస్ స్టేషన్ పరిసరాలు, లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కంఏద్రంలో కల్పించే న్యాయ సలహాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు, మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకుని, అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని, మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుందని, ఎవరైనా ఆకతాయిలు మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు అన్నారు. మహిళల సమస్యలపై ఫిర్యాదు చేయడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు నల్లగొండ జిల్లా షీ నెం 8712670235, జిల్లా ఎస్పీ 8712670200, షీ టీం ఇన్చార్జ్ సీఐ కరుణకకర్ 8712670143, మిర్యాలగూడ ఇంచార్జి ఎస్ఐ కోటేష 8096004465 నెంబర్లకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పీఎస్ సీఐ కరుణాకర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు నుండి యువతిని తోసేసిన దుండగుడు

**గాయాలకు గురైన శిరీష**





**మిర్యాలగూడ, జూలై 9 ప్రభాతవార్త**
కదులుతున్న రైలులో యువతిపై అఘాయిత్యానికి ప్రయత్నించిన దుండగుడు, అమె ప్రతిఘటించడంతో కిందికి తోసి వేసేందుకు ప్రయత్నిస్తూ తాను కిందపడిపోవడంతో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం రాత్రి మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో సమీపంలోని వాటర్‌ట్యాంక్‌తండా వద్ద చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా జులుమూరు మండలం రానాదుర్గం గ్రామానికి చెందిన కొంగరపు శిరీష విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో హైద్రాబాద్‌కు బయలుదేరింది. అదే రైల్లో ఒరిస్సా రాష్ట్రం, మల్కనగిరి జిల్లా మలవరానికి చెందిన నట్టు బిస్వాస్ అనే యువకుడు ప్రయాణిస్తూ యువతి పట్ల ఈవ్‌టీజింగ్‌కు పాల్పడ్డారని తెలిపింది. మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో యువతి వాష్‌రూమ్‌కు వెళ్లడంతో అదే అదునుగా భావించిన యువకుడు సదరు యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అఘాయిత్యానికి పాల్పడడంతో యువతి తీవ్రంగా ప్రతిఘటించడంతో అమెను కిందకి తోసి వేసేందుకు ప్రయత్నించాడని, అమె అతడి చేతిని గట్టిగా పట్టుకోవడంతో అమెతో పాటు యువకుడు కూడా కిందపడి గాయాలపాలయ్యాడు. గాయాలైనప్పటికీ సదరు యువతి సమీపగ్రామానికి చేరుకోవడంతో తాజా మాజీ సర్పంచ్ రామచంద్రునాయక్ స్పందించి యువతిని చికిత్స కోసం మిర్యాలగూడలోని ఏరియా అసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.